STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 24 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 28 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




## డిజిటల్ అరెస్టులపై సుప్రీం సీరియస్

- రాష్ట్ర ప్రభుత్వాలు, సీబీఐకి నోటీసులు
- కేసుల దర్యాప్తు వివరాలు ఇవ్వాలని ఆదేశాలు
- ప్రణాళిక రూపొందించాలని సీబీఐకి ఆదేశం

04

దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిజిటల్ అరెస్టులు ఘటనలపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. విపరీతంగా పెరుగుతున్న డిజిటల్ అరెస్టుల ఘటనలపై న్యాయ స్థానం సీరియస్ అయింది. ఈ కేసుల్లో దర్యాప్తు సరిగ్గా జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

## డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కల్పించాలి



- అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి
- ఐపీఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ముర్ము

04

## రైతులకు ఎలాంటి నష్టం జరగొద్దు

ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగాలి

### మొంథా తుపాను నేపథ్యంలో అధికారులకు సీఎం ఆదేశాలు



**హైదరాబాద్, అక్టోబర్27:** మొంథా తుపానుతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉం దని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ధాన్యం, పత్తి, మొక్క జొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులకు నష్టం జరగకుండా, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సోమవారం సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాగా

మిగతా 2 లో

### పథకాలపై నివేదిక ఇవ్వండి



### తుపాన్ ప్రభావంపై ప్రభుత్వం అలర్ట్

మంత్రి ఉత్తమ్ సమీక్ష



2

### హైడ్రా పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

పంటల కొనుగోలుకు

### అనుమతులు ఇవ్వాలి

కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి



2

ప్రైస్ సపోర్టు స్కీమ్ కింద పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రయోజనాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.



రియాజ్, నిందితుడు

## రీల్ VS రియల్

- రియాజ్ ఎన్‌కౌంటర్ వాస్తవం ఏమై ఉంటుంది?
- ఈ ఎన్‌కౌంటర్ 'నకిలీ'దని తేలితే ఏమవుతుంది!?
- బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టం ఏమి చెబుతున్నది!

రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన కమిషన్ నవంబర్ 24వ తేదీ లోపు ఎన్‌కౌంటర్‌కు సంబంధించి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని డీజీపీని ఆదేశించింది. విచారణలో ఈ ఎన్‌కౌంటర్ 'నకిలీ'దని తేలితే, కాల్పులు జరిపిన పోలీసు అధికారులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 103 (హత్య) లేదా సెక్షన్ 104 (నేరపూరిత మానవ వధ) కింద కేసులు నమోదు కావడం ఖాయం.

మిగతా 5 లో



## అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలి

### కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్

### జిల్లా అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష

**అమరావతి :** మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో

మిగతా 2 లో



సుప్రీంకోర్టు తదుపరి

### సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సీజేఐ గవాయ్

.. వివరాలు 4లో

### 4 రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక


.. వివరాలు 2లో

### మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

- బీజేపీ స్కూళ్లో శిక్షణ పొందిన రేవంత్
- బీఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



.. వివరాలు 3లో



మమకారం చూపించి..

## హామీ మరిచి..

చిన్న హామీని కూడా నిలబెట్టుకోలేని రేవంత్ సర్కారు

జర్నలిస్టుల విశ్వాసానికి తూట్లు ద్రోహం

ఆటకెక్కిన జర్నలిస్టుల పెన్షన్ హామీ

5

బాలికల బాత్‌రూంలో

## కెమెరాలు

ప్రభుత్వ పాఠశాలలో కెమెరా అమర్చిన అటెండర్

గంగాధర మండలం పాఠశాలలో ఘటన

ఘటనపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

2






ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, రామాయపట్నం వంటి పోర్టులకు తప్పనిసరిగా రైల్వే అనుసంధానం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## ఐకానిక్ రైల్వే స్టేషన్లు

- రాష్ట్రంలోని రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి :** ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు, లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైలు రవాణా కారిడార్లే కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం

మిగతా 5 లో



# ప్రభుత్వ పాఠశాల బాత్‌రూంలో కెమెరా

## బాలికల బాత్‌రూంలో కెమెరా అమర్చిన అటెండర్

## ఘటనపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

**గంగాధర, అక్టోబర్27:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బాలికల వాష్‌రూమ్‌లో అటెండర్ యాకూబ్ పాషా గోప్యంగా కెమెరా అమర్చి వీడియోలు చిత్రీకరించినట్లు బాలికలు గుర్తించారు. వాష్‌రూమ్‌లో కెమెరా అనుమానాస్పదంగా మెరుస్తుడడంతో గమనించిన కొందరు బాలికలు, తమ తల్లిదండ్రులకు చెప్పారు. పాఠశాలహెడ్మాస్టర్ పై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం వెలుగులోకి రావడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గంగాధర ఎస్ఐ వంశీ కృష్ణ, సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి, వాష్ రూమ్ నుంచి కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. "కొంతమంది పిల్లలు అటెండర్ వలన ఇబ్బంది పడుతున్నారని చెప్తున్నారు. పిల్లలు ఆ ఇబ్బందికి సంబంధించిన నివేదికను తయారు చేసుకున్నారు. ఆ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు ఇస్తారు. ఆ రిపోర్ట్ ప్రకారం ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుంటారు." అని గంగాధర ఎంఈఓ ప్రభాకర్ రావు తెలిపారు. పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, స్నేహిత, సఖీ టీమ్ ద్వారా ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న అమ్మాయిలందరికీ కౌన్సెలింగ్ ఇస్తున్నారని చెప్పారు. ఏదైనా ఇబ్బంది పడితే చెప్పడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని, జిల్లా కలెక్టర్ వీటిని ఆర్గనైజ్ చేస్తున్నారని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. సఖీ కేంద్రం వారు కూడా తమ నివేదిక తయారుచేసి ఉన్నత అధికారులకు సమర్పిస్తారు. ఉన్నతాధికారులు చెప్పిన విధంగా తాము నడుచుకుంటామని తెలిపారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల అటెండర్ యాకూబ్ పాషా, విద్యార్థినుల ఫొటోలు తీసి అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నాడని ఆరోపిస్తూ బీజేపీ శ్రేణులు మధురానగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించాయి. నిందితుడిని, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గంటసేపు రోడ్డుపై బైఠాయించారు. దీంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.

### ఏసీపీతో మాట్లాడిన బండి సంజయ్

పాఠశాల అటెండర్ యాకుబ్ భాష నిర్వాకంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. టాయిలెట్లలో కెమెరాలు పెట్టి లైంగిక వేధింపులకు పాల్పడ్డ వైనంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండర్ వేధింపులు భరించలేక తల్లిదండ్రులకు విద్యార్థులకు చెప్పి బోరున విలపించారన్నారు. దీనిపై కరీంనగర్ రూరల్ ఏసీపీతో బండి సంజయ్ మాట్లాడారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితుడి వద్దనున్న వీడియోలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఆందోళనలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

## దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు • త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం



### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 27:** మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసులో విచారణ చేస్తున్నట్లు నగర సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీప్‌ఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టును సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

# అధికారిక గృహాల మరమ్మత్తులు

**హైదరాబాద్, అక్టోబర్ 27:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అధికారిక గృహాల మరమ్మతుల ఖర్చుల పరిమితులు పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారుల గృహాల రిపేర్ ఖర్చులకు కొత్త సీలింగ్ లిమిట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతుల కోసం రూ.20 లక్షల వరకు ఖర్చుకు అనుమతినిచ్చింది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల గృహాలకు రూ.12 లక్షల వరకు సీలింగ్ పరిమితిని పెంచింది. ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు ఖర్చు చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. పదిహేనేళ్ల క్రితం నిర్ణయించిన రేట్లను తాజాగా సోమవారం సడలించింది. పెరిగిన కూలీ, మెటీరియల్ ఖర్చుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్/బీ చీఫ్ ఇంజనీర్ సిఫార్సులపై ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త లిమిట్ల అమలు వెంటనే చేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

# నేడు రైతు నేస్తం కార్యక్రమం

**హైదరాబాద్, అక్టోబర్ 27:** వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో ఆయా ప్రాంతాల రైతులు పాల్గొనాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. ఈ మంగళవారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు పత్తి కొనుగోలు మరియు మొక్కజొన్న కొనుగోలు అంశాలపై మార్కెటింగ్, మార్క్ఫెడ్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కార్యక్రమం నిర్వహించబడును. కావున రైతు సోదరులు అందరూ తమ దగ్గరలో ఉన్న రైతు వేదికల ద్వారా పాల్గొని మీ సందేహాలను నివృత్తి చేసుకోగలరు. ఇతర వివరాలకు దగ్గరలోని వ్యవసాయ అధికారులను సంప్రదించగలరని సూచించారు.

# రైతులకు ఎలాంటి నష్టం జరగొద్దు

మొదటి పేజీ తరువాయి

ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో సోమవారం పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

### పథకాలపై నివేదిక ఇవ్వండి..

ప్రజా ప్రభుత్వం వచ్చి డిసెంబర్ నాటికి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా.. ఈ కాలంలో వివిధ శాఖల పరిధిలో అమలు చేసిన పథకాలు, మేనిఫెస్టోలో పెట్టి ఇంకా అమలు కాని స్కీములపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఆలస్యమవుతున్న హామీల జాబితాను కూడా తయారు చేయాలని చెప్పారు. అంతేకాకుండా, ఆ పెండింగ్‌లో ఉన్న హామీలను భవిష్యత్తులో అమలు చేయాలంటే ప్రభుత్వ ఖజానాపై పడే అదనపు ఆర్థిక భారం ఎంత? వాటిని అమలు చేస్తే అయ్యే మొత్తం ఖర్చు ఎంత? ఆ ఖర్చు కోసం ప్రస్తుతానికి అందుబాటులో నిధులు ఏ మేరకు ఉన్నాయి? నిధుల కొరత ఉంటే.. ప్రత్యామ్నాయంగా నిధులను ఎలా సమకూర్చుకోవాలి అనే దానిపై ఆర్థిక శాఖతో కలిసి ఒక పటిష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం రెండేండ్ల పాలన పూర్తి చేసుకుంటున్న తరుణంలో.. క్షేత్రస్థాయిలో సంక్షేమ ఫలాల పంపిణీ తీరును సమీక్షించడంతో పాటు, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సమగ్ర నివేదికను ఆధారం చేసుకోవాలని సీఎం భావిస్తున్నట్లు సెక్రటేరియెట్ వర్గాలు చెప్తున్నాయి.

## తుపాన్ ప్రభావంపై ప్రభుత్వం అలర్ట్..

### మంత్రి ఉత్తమ్ కీలక సమీక్ష..

**హైదరాబాద్, అక్టోబర్27:** మొంథా తుఫాన్ ప్రభావంపై తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సీఎం ఆదేశాల మేరకు సచివాలయంలో కీలక సమీక్షా సమావేశంనిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంపై తుపాన్ ప్రభావం ఏ మేరకు ఉంటుందనే విషయం గురించి చర్చించారు. అలాగే తుఫాన్ ప్రభావం కారణంగా ధాన్యం కొనుగోళ్లకు ఆటంకం లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. టార్పాలిన్‌లను వినియోగించి ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 8,342 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. వీటిల్లో ఇప్పటికే 4,428 కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. మిగిలినవి త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 22, 433 మంది రైతుల నుంచి 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం విలువ దాదాపు రూ. 431.09 కోట్లు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియలో ఎవరిపైనైనా అవినీతి ఆరోపణలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు నష్టం జరిగితే తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.




# పంటల కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలి

### కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు27:** కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రైస్ సపోర్టు స్కీమ్ కింద పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెసర, మినుము పంటలను వందశాతం వరకు, సోయాబీన్‌ను 50శాతం వరకు ఎంఎస్పీ కింద కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు మంత్రి తుమ్మల. మొక్కజొన్న, జొన్న పంటలను కూడా ప్రైస్ సపోర్టు స్కీమ్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.



### ధాన్యంపై కీలక ఆదేశాలు..

మరోవైపు... ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు. రోడ్లు, కొనుగోలు కేంద్రాల వద్ద నేలపై ధాన్యం ఉంచవద్దని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుకు, జిన్నింగ్ మిల్లులకు తీసుకురావడానికి ముందు పత్తిలో తేమశాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. 12 శాతం మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని చెప్పుకొచ్చారు. మార్కెట్ యార్డు, జిన్నింగ్ మిల్లులకు రాకముందే తేమ శాతం చెక్ చేసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తేమశాతం ఎక్కువ ఉన్నా పత్తి పంట కొనాలని కేంద్ర ప్రభుత్వంపై తాము ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆదివారం లేఖ రాశామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పత్తి రైతులకు గరిష్ట మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు పత్తి రైతులు తేమ శాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు

# హైడ్రా పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

## దశాబ్దాల సమస్యకు వెంటనే పరిష్కారం

## హైడ్రాకు వస్తున్న ఫిర్యాదులే నిదర్శనం

**హైదరాబాద్, అక్టోబర్ 27:** దశాబ్దాల నాటి సమస్యలకు గంటల్లో, రోజుల్లో పరిష్కారం చూపు తోందంటూ పలువురు తమ పనితీరును ప్రశంసిస్తున్నారని హైడ్రా స్పష్టం చేసింది. కబ్జాలు జరుగుతుంటే నగర ప్రజలు చూస్తూ ఊరుకోవడంలేదని.. నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నారని తెలిపింది. సోమవారం ప్రజావాణికి 52 ఫిర్యాదులందాయని పేర్కొంది. త్వరితగతిన పరిష్కారం లభిస్తున్నందువల్లే ఫిర్యాదులు చేస్తున్నారని వివరించింది. చాలామంది బాహాటంగా ఫిర్యాదు చేస్తున్నారని.. మరి కొంతమంది తమ వివరాలు బయటపెట్టవద్దని అధికారులకు సూచిస్తున్నారని తెలిపింది. కూకట్‌పల్లిలోని హస్మత్‌పేట గ్రామంలో ప్రభుత్వానికి చెందాల్సిన 10 ఎకరాలు కబ్జా చేసేస్తున్నారంటూ తమకు ఫిర్యాదు అందిందని హైడ్రా స్పష్టం చేసింది. తూములు మూసేసి, అలుగులు ఎత్తు పెంచడంతో చెరువు పై భాగంలో ఉన్న భూములు, లే ఔట్‌లు నీట మునగుతున్నాయని కొంతమంది కంప్లైట్ చేసినట్లు తెలిపింది. మరికొంత మంది చెరువుల్లో మట్టి పోసి ఎకరాలకొద్దీ కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు వివరించింది. ఈ ఫిర్యాదులను కమిషనర్ రంగనాథ్ నేరుగా పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కార బాధ్యతలను అప్పజెప్పారని తెలియజేసింది. శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామం పరిధిలోని సరసింహకుంట తూములు మూసేసి.. అలుగు ఎత్తు పెంచడం వల్ల ఎఫ్‌టీఎల్ కంటే ఎక్కువ నీరు నిలిచి తమ పంట పొలాలు మునిగిపోయాయని ఆ గ్రామ ప్రజలు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ, మండలంలోని బీరంగూడలో ఉన్న శాంబుని కుంట కబ్జాలకు గురి అవుతోందని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సాగర్‌రోడ్డులో ఉన్న యశోదనగర్ కాలనీలో శివారు ఇంటి స్థలాల వారు రోడ్డును కలిపేసుకుని దారి లేకుండా చేస్తున్నారని యశోదనగర్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో పరికి చెరువులో సుమారు 12 ఎకరాల మేర రాత్రికి రాత్రి మట్టిపోసి నింపుతున్నారని.. నంబరు ప్లేటు లేని వాహనాలను వినియోగిస్తున్నారని అక్కడి నిర్వాసితులు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువులోకూడా మట్టిపోసి.. భవన నిర్మాణాలు చేపడుతున్నారని.. అడ్డుకున్న తమపై దాడి చేయడమే కాకుండా.. స్థానిక పోలీసు స్టేషన్లో కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు కంప్లైంట్ చేశారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని బాలానగర్ మండలం, హస్మత్‌పేట్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఓల్డ్ బోయిన్‌పల్లి నివాసులు హైడ్రా ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు.



# తెలంగాణలో రాగల 4 రోజులు భారీ వర్షాలు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్ 27:** తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.



# మహిళా అధికారులకు వేధింపులు

- వేధింపు మంత్రులను తొలగించండి
- అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుడం ఏమిటి
- కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ బండి




**కరీంనగర్, అక్టోబర్ 27:** మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. సోమవారం కరీనంగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అన్ని ÷ర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు. నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయి పటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి




- బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి
- ఆటో డ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్, అక్టోబర్ 27:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ.24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేచేశారు. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండని పిలుపునిచ్చారు.

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

- బీజేపీ స్కూళ్లో శిక్షణ పొందిన రేవంత్
- బీఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు
- కొన్ని పొరపాట్లు చేసినా.. మేలు చేశాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 27:** మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మైనార్టీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం 4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనార్టీ నేతల సమావేశంలో ఆయన రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్–బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల్లోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.




# చర్చిల్లో బీఆర్ఎస్ ప్రచారం

## నిబంధనల ఉల్లఘంనలతో మోసం

## ఆధారాలతో ఇసికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబర్ 27:** బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్‌పై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టిలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుందని.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు.

# కవితకు సమాధానం చెప్పు

## పదేళ్లు దండుపాళ్యం బ్యాచ్ లాగా దోచారు

## మరోమారు హరీష్ రావుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి



**హైదరాబాద్, అక్టోబర్ 27:** కవిత చేసిన ఆరోపణలకు ముందు హరీష్‌రావు సమాధానం చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. మీ కుటుంబంలో గొడవలు పెట్టుకుని.. మంత్రివర్గాన్ని విమర్శించడమేంటని మండిపడ్డారు. మేమే రాజులం.. మేమే మంత్రులం అన్నట్లుగా పరిపాలన చేశారు. పదేళ్లు పాలించిన హరీశ్‌రావు.. రాష్ట్ర కేబినెట్‌లో పంపకాల గురించి మాట్లాడుకున్నారంటూ మాట్లాడతారా? నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తారా? అబద్దాలు పదిసార్లు చెప్పి నిజం అని నమ్మించే పనిలో హరీశ్‌రావు ఉన్నారని అంటూ మంత్రి ధ్వజమెత్తారు. కేబినెట్ మంత్రులపై చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. 'దండుపాళ్యం అని మమ్మల్ని అంటున్నావు.. పదేళ్లు మీరు స్టువర్టుపురం దొంగల్లా పంచుకున్నారా?, పదేళ్లు మీ కేబినెట్‌లో అసలు మాట్లాడే అవకాశమే లేదు కదా..? ఐతే మీరు.. మీ బామ్మర్ది? మీ మామే కదా? మాట్లాడింది. కనీసం హోంమంత్రిని కూడా ప్రజా భవన్‌కు రానియని చరిత్ర మీది. సామాన్య కార్యకర్తలే ప్రస్తుతం మంత్రులుగా ఉన్నారు. దళితులు.. బలహీన వర్గాల బిడ్డలం కేబినెట్‌లో ఉన్నాం. బడుగు.. బలహీన వర్గాలు అంటే నీకు ఎందుకు అంత చిన్నచూపు. కేబినెట్ మీద విషం కక్కినావు. హరీశ్‌రావు నామినేషన్ వేసే సిద్దిపేట వేంకటేశ్వర స్వామి ఆలయంకి రమ్మంటే తోక ముడిచాడు. హరీశ్‌రావు? అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వస్తా అని.. ఇప్పటి మేము కాదు.. మా కొప్పుల ఈశ్వర్ వస్తాడు అంటున్నారు. తోక ముడిచావు హరీశ్‌రావు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడటం మానుకో అంటూ మంత్రి లక్ష్మణ్ హితవు పలికారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లింపులు ఏవీ

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు



**హైదరాబాద్, అక్టోబర్ 27:** పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్, పింఛన్ ఇవ్వడం లేదని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. . రెండేళ్ల నుంచి బెనిఫిట్స్ రావడం లేదని ముఖ్యమంత్రికి లేఖ రాశానని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని రామచందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల కాళ్లు పట్టుకునే దుస్థితికి తీసుకొచ్చిందన్నారు. రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని అమ్మలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోంది. సాధారణ వ్యక్తికే కాదు.. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. రౌడీ షీటర్లపై కేసులు ఎత్తివేస్తుంది. వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుంది. మజ్లీస్‌తో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను దెబ్బతీస్తోంది' అని రామచందర్‌రావు ఆరోపించారు.

28-10-25 Samayam_Layout 1 10/28/2025 3:53 AM Page 4



## సంపాదకీయం




# తీరు మార్చుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎలుకతోలు తెచ్చి ఎన్నేళ్లు ఉతికినా...నలుపునలుపేగాని తెలుపు గాదయా అని సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. కెసిఆర్‌పై అసహనం, కెటిఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం..కుటుంబ పాలనా పెత్తనం వంటివన్నీ సహించలేక బిఆర్ఎస్ పాలనపై విసుగుతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు తప్ప.. కాంగ్రెస్ హామీలపైనో లేదా రేవంత్‌పై ప్రేమతోనో లేదా..రాహుల్, సోనియాలపై భక్తితోనే ప్రజలు ఓట్లు వేయలేదు. అలాగే బిజెపి ఆడిన నాటకాలు కూడా ప్రజలు తిరస్కరించారు. బండి సంజయ్ రాకతో బిజెపి మంచి స్థితికి వచ్చింది. కానీ బిజెపి అధ్యక్షుడిగా సంజయ్‌ను తలగించడం, కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకోవడం వంటి కారణాలతో కూడా బిజెపికి దక్కాల్సిన అధికారం కాంగ్రెస్‌కు దక్కింది. ఇవన్నీ నిజాలు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ మరచిపోయి పాలన సాగిస్తోంది. బిఆర్ఎస్ పాపాలను విమర్శిస్తున్న వీరు తాము కూడా అదేపనిలో ఉన్నారు. పైరవీలు, పర్సెంటేజీలు, బెదరింపులు వంటి వ్యవహారాలపై బలంగా ప్రచారం సాగుతోంది. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు ఒక్కటంటే ఒక్కటి తీసుకోవడం లేదు. ఆరు గ్యారెంటీలు, అప్పులు తప్ప చేసిన నిర్ణయాత్మక కార్యక్రమాలు లేవు. మంత్రుల్లో అనైక్యత కారణంగా పనులు సాగడం లేదు. గుంటల రోడ్లను కూడా పూడ్చలేని అసమర్థత కనిపిస్తోంది. కాంగ్రెస్ రాజకీయాలు గతంలో కూడా ఇలాగే ఉండేవి. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయేలా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు, పాత జమానా తాలూకు వ్యవహారాలు కనపించకుండా పోయాయి. ప్రభుత్వంపై వైఎస్ తనదైన ముద్ర వేశారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు జీర్ణించుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కావడం లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలే గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. మరోవైపు నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ సిఎం రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికలకు ముందు రేవంత్ మాటతీరు, హామీల తీరు చూసి రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ, కొత్తగా సంచనల నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సురేఖ దంపతులపై ప్రజల్లో ముందునుంచీ సదభిప్రాయం లేదు. తాజా వ్యవహారంలో ఆమెపై చర్యలు తప్పవని అంతా భావించారు. ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. నిజంగానే చర్యలు తీసుకుని ఉంటే కాంగ్రెస్ ఇమేజ్ పెరిగేది. సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చు కున్నారన్న అభిప్రాయం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటు న్నారని అంటున్నారు. ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిని ప్రైవేట్ సందర్భాల్లో విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. గ్రామపంచాయితీ లెవల్లో వేయి చేతిలో పెట్టనిదే ఏ పనీ జరగడం లేదు. ఎసిబి దాడులు చేస్తున్నా పిసరింత ప్రభావం కూడా కనిపించడం లేదు. ఉద్యోగుల అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ అలా జరగడం లేదు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులపై పట్టు లేదన్న వాదన బలపడింది. ఇకపోతే గందరగోళ నిర్ణయాలకు తోడు, అదేపనిగా గత బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ సాగుతున్నారు. దానిబదులు ఏదైనా అవినీతిపై గట్టి చర్య తీసుకుని ఉంటే ప్రభుత్వ ఇమేజ్ పెరిగి ఉండేది. అలా కాకుండా కాంగ్రెస్ అధిష్టానానికి సంచులు మోస్తున్నారన్న ప్రచారం గ్రమస్థాయిలో నాటుకు పోచింది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా బెడిసి కొడుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర్ణయం విషయంలో అపరిపక్వత బయటపడింది. ప్రజల్లో చులకన అయ్యారు. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన సమస్యలను అధ్యయనం చేయకుండా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వం అభాసుపాలయ్యింది. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత బిజెపిదేనంటూ దానిపై నెపాన్ని మోపడం కూడా చేతకానితనాన్ని రుజువు చేసింది. 42శాతం హామీ ఇచ్చింది కాంగ్రెస్ అయితే దానికి బిజెపిని బద్నాం చేయడం కూడా ప్రజలకు రుచించడం లేదు. పర్యవసానాలు ఆలోచించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొంటున్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కొంత ఇమేజ్ పెరుగుతుంది. లేదంటే అతఃపాతాళానికి పతనం తప్పదు. బిసికి టిక్కెట్ ఇచ్చి ప్రచారం చేస్తున్నా.. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు నడిపించాల్సిన ర ఆహుల్ సొంత రాజకీయాలతో మునిగి పోయారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను చూసీచూడనట్లుగా పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఎందుకంటే కాంగ్రెస్ పాలనాతీరు చూస్తున్న ప్రజలు కెసిఆర్ నయం అన్న భావనకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ మారకుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో ఇక అధికారంలోకి రావడం కల్ల.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

- త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో నిర్వహణ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ పక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ పక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవ్వుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

# డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

### ప్రణాళిక రూపొందించాలని సీబీఐకి ఆదేశం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** డిజిటల్ అరెస్టులపై సీబీఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హరియాణాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసు నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది. ఈ సందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మయన్మార్, థాయ్‌లాండ్ వంటి ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయని, ఈ కేసుల దర్యాప్తునకు ఒక ప్రణాళికను రూపొందించాలని సీబీఐను ఆదేశించింది. కేంద్ర ఏజెన్సీ దర్యాప్తులో పురోగతిని పరిశీలిస్తామని, దానిని బట్టి అవసరమైన ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్టు కేసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలను సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది.

# డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

**అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి ● ఐపీఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.



# సుప్రీంకోర్టు తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

### కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సీజేఐ గవాయ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక పక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

# ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యత

### తీవ్రమైన వాయుకాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు

### ఆస్పత్రుల్లో పెరుగుతున్న శ్వాసకోస కేసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణెశిశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయుకాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించ వచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఒఖిఎ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ-కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్-పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.




28-10-25 Samayam_Layout 1 10/28/2025 3:53 AM Page 5



# రాష్ట్రంలో ఐకానిక్ రైల్వే స్టేషన్లు

మొదటి పేజీ తరువాయి


సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు.

### హైస్పీడ్ రైల్వే కారిడార్లపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్–బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్–చెన్నై మార్గాల్లో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా, తిరుపతిని కలుపుతూ చెన్నై–బెంగళూరు హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఖరగ్‌పూర్ నుంచి చెన్నై వరకు నిర్మించ తలపెట్టిన డెడికేటెడ్ రైలు రవాణా కారిడార్ పనులపైనా ఆయన దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఉత్తర–దక్షిణ భారతాలను కలిపే మార్గాలపై దృష్టి సారించామని, ఇకపై తూర్పు–పశ్చిమ రాష్ట్రాలను అనుసంధానించే ప్రాజెక్టులకూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

### అమరావతి, గన్నవరంలో కొత్త టెర్మినళ్లు.. ఐకానిక్ స్టేషన్ల నిర్మాణం

రాజధాని ప్రాంతంలో రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి రైల్వే శాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు.



వీటి నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ, గుంటూరు నగరాల్లోనూ కోచింగ్ టెర్మినళ్లను విస్తరిస్తున్నట్లు అధికారులు వివరించారు. మరోవైపు, రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను 'ఐకానిక్ స్టేషన్లు'గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నూతన రాజధాని అమరావతిలో నిర్మించే రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్న డిజైన్‌తో నిర్మించాలన్నారు. తిరుపతిలో ప్రయాణికుల సౌకర్యార్థం స్కైవాక్ నిర్మించాలని, విశాఖలో జ్ఞానాపురం వైపు స్టేషన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను అధిగమించవచ్చని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా 73 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద ఆధునీకరిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పుష్కరాల కోసం వివిధ ప్రాంతాల నుంచి 1,012 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని వారు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మమకారం చూపించి.. హామీ మరిచి..



## చిన్న హామీని కూడా నిలబెట్టుకోలేని రేవంత్ సర్కారు

## జర్నలిస్టుల విశ్వాసానికి ఘోరమైన ద్రోహం

## ఆటకెక్కిన జర్నలిస్టులు పెన్షన్ హామీ



**హైదరాబాద్, అక్టోబర్ 27 (సమయం న్యూస్):** జర్నలిస్టులను మాటలతో మమకారం చూపి, అధికారంలోకి వచ్చిన ప్రజాపాలన ప్రభుత్వం, ఇప్పుడు అదే జర్నలిస్టులను మరచిపోయింది. ఎన్నికల సమయంలో ఘోషించిన "జర్నలిస్టుల సంక్షేమ హామీలు" ఇప్పుడు కాగితాలమీదే మిగిలిపోయాయి. రెవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న హామీ అయినా నిలబెట్టుకోలేని పరిస్థితి ప్రజా పాలనలో ఉన్న చిత్తశుద్ధి లోపాన్ని స్పష్టంగా చూపుతోంది.

### రూ.200 కోట్లు పెద్ద విషయం కాదు

జర్నలిస్టుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.200 కోట్ల నిధి ప్రభుత్వం విడుదల చేస్తే, వడ్డీ ద్వారానే హామీలను అమలు చేయవచ్చని అధికారులు చెబుతున్నారు. నెలకు 5.5% వడ్డీ రేటు ప్రకారం అంచనా వేస్తే, జర్నలిస్టుల పింఛన్, మరణానంతర సాయం, కుటుంబ ఆర్థిక సహాయం అయినా ప్రభుత్వం చర్య తీసుకోకపోవడం దారుణం. జర్నలిస్టుల హామీలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్నప్పటికీ, ఆచరణలో బూడిదవ్వడం జరిగింది.

### జర్నలిస్టులకు ఇచ్చిన మూడు హామీలు

1. రూ.200 కోట్ల జర్నలిస్టుల సంక్షేమ నిధి
2. 58 ఏళ్లు నిండిన జర్నలిస్టులకు పెన్షన్
3. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.2 లక్షల సాయం మరియు ఐదేళ్లపాటు నెలకు రూ.5 వేల ఆర్థిక సహాయం

ఈ హామీలు మేనిఫెస్టో 72వ పేజీలో స్పష్టంగా ఉన్నాయి. అయితే, ప్రజాపాలన ప్రభుత్వం వాటిని "మర్చిపోయిన వాగ్దానాల జాబితాలో" చేర్చేసింది.

### సలహాదారుల తడబాటుతో నిలిచిన పథకం

గతంలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జర్నలిస్టుల పింఛన్ పథకం ప్రతిపాదించినప్పుడు, కొందరు "మేధావులు" పీఎఫ్, ఈఎస్ఐ లేకుండా పింఛన్ సాధ్యం కాదని చెప్పి ఫైల్ నిలిపేశారు. విచిత్రం ఏమిటంటే, అదే వ్యక్తి ఇప్పుడు కూడా ప్రజాపాలన ప్రభుత్వ సలహాదారుడిగా ఉన్నాడు. ఆయన సలహా వల్లనే జర్నలిస్టుల పథకం కాగితాల దశలోనే నిలిచిపోయిందని మీడియా వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

"రైసింగ్ తెలంగాణ" అని చెప్పుకునే ప్రభుత్వం, జర్నలిస్టుల ఆశల్ని కూలదోస్తోంది. ప్రస్తుతం మీడియా అకాడమీ వద్ద రూ.42 కోట్లు ఉన్నాయి. అదనంగా రూ.158 కోట్లు విడుదల చేస్తే, ఆ నిధులపై వచ్చే వడ్డీతోనే పింఛన్ పథకం సుస్థిరంగా నడుస్తుంది. ఇది ప్రభుత్వానికి పెద్ద భారం కాదు. అయితే ప్రభుత్వం ఆచరణలోకి రావడంలో ఆసక్తి చూపడం లేదు. జర్నలిస్టుల శిక్షణ, సమావేశాలకు ఉద్యోగుల జీతభార్యలకు బడ్జెట్ కేటాయింపులు చేస్తే సరిపోతుంది. గత ప్రభుత్వంలో35 కోట్ల వడ్డీ తోనే కరోనా కష్ట కాలంలో సుమారు 10 కోట్ల వరకు జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేసిన ఘనత ఉంది అంతేకాకుండా మరణించిన కుటుంబాలకు ఒక లక్ష,బాధిత కుటుంబాలకు 3 వేలు పెన్షన్ పిల్లలకు స్కాలర్ షిప్ అందజేసిన చరిత్ర ఉంది కరోనా తర్వాత మరో 7 కోట్లు విడుదల చేశారు ప్రస్తుతం మీడియా అకడమివద్ద రూ.42 కోట్లు కలవు. మీడియా అకాడమీ చొరవ తీసుకొని మరోసారి ప్రభుత్వ దృష్టి కి తీసుకొని జర్నలిస్టుల పెన్షన్ పథకం అమలుకు కృషి చేయాలని జర్నలిస్ట్ సంఘాలు కోరుతున్నాయి. మీడియా అకాడమీ చొరవతో పేపర్ యాజమాన్యాలతో మాట్లాడి జర్నలిస్టుల పీఎఫ్ చెల్లించేలా చర్యలు తీసుకోవచ్చు.

- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడానికి జర్నలిస్టులు కూడా కృషి ఎంతో ఉంది. మా హామీని ఎందుకు మర్చిపోయింది?"
- "మా పింఛన్ ఫైల్ ఎక్కడో, ఎవరి టేబుల్‌పైనో ధూళి పట్టి ఉంది. దాన్ని కదిలించే చిత్తశుద్ధి ఎక్కడ?"
- జర్నలిస్టుల సంక్షేమంపై దృష్టి సారించని ప్రభుత్వం, ప్రజల మనసుల్లో నిలవదు. హామీలను అమలు చేయకపోతే ప్రజాపాలన ప్రభుత్వం చరిత్రలో చెడు ఉదాహరణగా మిగిలిపోతుంది.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జర్నలిస్టుల సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేస్తే, ఆయన పేరు నిజమైన "రైసింగ్ తెలంగాణ" నాయకుడిగా నిలుస్తారు. లేకపోతే జర్నలిస్టుల విశ్వాసాన్ని కోల్పోయిన మరో రాజకీయ నాయకుడిగా చరిత్రలో కలిసిపోతారు.

### ప్రమాద బీమా పాలసీ ఏజెన్సీ ఎంపికలో అలసత్వం

ఉమ్మడి రాష్ట్రం నుంచి జర్నలిస్టుల ప్రమాద బీమా సమాచార్ శాఖ ద్వారా అమలు చేస్తున్నది. అప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వంలో కూడా నిరంతరంగా కొనసాగించి, ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి 5 లక్షల సహాయం అందిస్తున్నది. ప్రతిపాదన వచ్చిన నెల రోజుల్లో సమాచార శాఖ బాధిత కుటుంబాలకు అందిస్తున్నది. అంతేకాకుండా ఏజెన్సీ సమస్య పరిష్కరించకపోతే, ఏజెన్సీతో స్వయంగా మాట్లాడి క్లియర్ కు కృషి చేస్తారు. ఏదైనా ప్రమాదంలో మరణించిన జర్నలిస్టు తరఫున ఏఎఫ్ఐఆర్, పంచనామా కాపీ, ఆధార్, అక్రిడిటేషన్ కార్డు దరఖాస్తుతో పాటు జత చేసి కమిషనర్ సమాచార పౌరసంబంధాల శాఖ హైదరాబాద్ కార్యాలయంలో అందజేయాలి. ఆ దరఖాస్తును వారు ఏజెన్సీకి పంపిస్తారు. ఏజెన్సీ వారు బాధిత ఇంటికి వచ్చి చెక్కును అందజేస్తారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తున్నది. మీడియా అకాడమీ ఇచ్చే ఆర్థిక సహాయానికి కూడా అర్హులు. గత జులై 24 పూర్తయ్యిన ఏజెన్సీ ఎంపిక ఇప్పటి వరకు ఎంపిక చేయడం లేబర్ శాఖ అలసత్వం వహిస్తున్నది. లేబర్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నారు.





# అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

తీరం దాటనుందని తెలిపారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధికారులకి పలు కీలక సూచనలు చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లాలో 12 మండలాలపై మొంథా తుపాను ప్రభావం ఉంటుందని తెలిసిన క్రమంలో ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలని సూచించారు పవన్ కల్యాణ్. ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి అవసరమైన ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు, గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ప్రజలకి తెలియ జేయాలని సూచించారు పవన్ కల్యాణ్. ప్రజలు ఎలాంటి ఆందోళనకి గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొంథా తుపాను తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. తుపాను దృష్ట్యా విద్యుత్ స్తంభాలు ఒకవేళ పడిపోతే వాటి పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగుల వివరాలు తెలుసుకొని.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని దిశానిర్దేశర చేశారు. 24 గంటలూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.




# రీల్ వర్సెస్ రియల్

## రియాజ్ ఎన్‌కౌంటర్ వాస్తవం ఏమై ఉంటుంది?

## ఈ ఎన్‌కౌంటర్ 'నకిలీ'దని తేలితే ఏమవుతుంది!?

## బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టం ఏమి చెబుతున్నది!

**సమయం క్రైం బ్యూరో, హైదరాబాద్ :** కానిస్టేబుల్‌ను దారుణంగా హత్య చేసిన రౌడీ షీటర్ రియాజ్‌ను పోలీసులు 'ఎన్‌కౌంటర్' చేసిన తీరు చట్టబద్ధ పాలనపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తోంది. రియాజ్ నేరం భయంకరమైనదైనప్పటికీ, అతడిని సజీవంగా పట్టుకుని, న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన రాజ్యాంగ విధిని పోలీసులు తుపాకీతో ముగించారు. 'ఆసుపత్రిలో పారిపోవడానికి ప్రయత్నించాడు'.. 'తుపాకీ లాక్కోవడానికి యత్నించాడు' వంటి పోలీసుల వాదనలు తర్కానికి నిలబడటం లేదు. ఈ 'తూటా న్యాయం' అనేది వ్యవస్థ తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి చేసే అత్యంత ప్రమాదకరమైన ప్రయత్నం. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయడంతో, న్యాయస్థానాల జోక్యం తప్పనిసరైంది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం, ప్రతి ఎన్‌కౌంటర్‌పై తప్పనిసరిగా ప్రథమ సమాచార నివేదిక నమోదు చేసి, మేజిస్టీరియల్ విచారణ జరిపించాలి. ఈ కేసులో కూడా నిష్పక్షపాత విచారణ జరగాలంటే, న్యాయస్థానం పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి. న్యాయస్థానం జోక్యం చేసుకోకపోతే, పోలీసుల 'ఆత్మరక్షణ' కథనం సులభంగా చట్టబద్ధతను పొందుతుంది.

### 'ఆత్మరక్షణ' అతిక్రమణ!

న్యాయ నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఈ కేసులో పోలీసుల చర్యలు భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 35 కింద లభించే ఆత్మరక్షణ హక్కు పరిధిని అతిక్రమించే అవకాశం ఉంది. నిందితుడు ప్రాణాపాయ స్థితిలో (ఆసుపత్రిలో) ఉన్నప్పుడు, అతడిని నిలువరించడానికి ప్రాణం తీయని ప్రత్యామ్నాయ పద్ధతులు ఉన్నప్పటికీ, కాల్పులు జరిపితే, అది ఉద్దేశపూర్వక చర్యగా పరిగణించవచ్చు. విచారణలో ఈ ఎన్‌కౌంటర్ 'నకిలీ'దని తేలితే, కాల్పులు జరిపిన పోలీసు అధికారులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 103 (హత్య) లేదా సెక్షన్ 104 (నేరపూరిత మానవ వధ) కింద కేసులు నమోదు కావడం ఖాయం. రియాజ్ కుటుంబ సభ్యులపై పోలీసులు 'ఘోరమైన టార్చర్, వేధింపులు' జరిపారన్న ఆరోపణలు పౌర హక్కుల ఉల్లంఘనలో అత్యంత దారుణమైన చర్య. నిందితుడి నేరానికి కుటుంబ సభ్యులను శిక్షించడం రాజ్యాంగ విరుద్ధం. నిర్బంధంలో ఉన్న వ్యక్తికి లేదా అతడి కుటుంబ సభ్యులకు గాయం కలిగించడం అనేది బీఎన్ఎస్ సెక్షన్ 184 కింద నేరం. అంతేకాకుండా, బీఎన్ఎస్ఎస్ (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) సెక్షన్ 43 ప్రకారం, అరెస్ట్ చేసిన వ్యక్తి వివరాలను వెంటనే అతడి బంధువులకు తెలియజేయాలి. ఈ చట్టాలను ఉల్లంఘిస్తూ కుటుంబ సభ్యులను వేధించడం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ని ధిక్కరించడమే.

### ఎక్కడ వీడియో రికార్డింగ్‌లు?

బీఎన్ఎస్ఎస్ చట్టం దర్యాప్తులో డిజిటల్ పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. అనుమానాస్పద మరణం జరిగిన ప్రాంతాన్ని వీడియో రికార్డ్ చేయాలని బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 532 సూచిస్తుంది. ఆసుపత్రి ఆవరణలో ఎన్‌కౌంటర్ జరిగితే, అక్కడ సీసీటీవీ ఫుటేజీలు, పోలీసు బాడీ కెమెరా రికార్డింగ్‌లు కీలకం. ఈ కీలకమైన డిజిటల్ సాక్ష్యాలను పోలీసులు న్యాయస్థానానికి సమర్పించకపోతే లేదా ధ్వంసం చేస్తే, అది బీఎన్ఎస్ సెక్షన్ 329 కింద సాక్ష్యాన్ని నాశనం చేసిన నేరంగా పరిగణించవచ్చు. పోలీసు వ్యవస్థ తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, బీఎన్ఎస్ యొక్క లక్ష్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తోందనడానికి ఈ ఘటనే నిదర్శనం. పోలీసుల దుష్ప్రవర్తన పై చర్యలు తీసుకోవడానికి బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 530 లో నిబంధనలు ఉన్నాయి. ఈ చర్యలను ఉన్నతాధికారులు గట్టిగా నిలువరించకపోతే, ఆ మొత్తం వ్యవస్థే నేరస్థుడిగా మారుతుంది. 'రూల్ ఆఫ్ లా' అంటే, చట్టం అందరికీ సమానంగా వర్తించడం.

### న్యాయ నిపుణుల హెచ్చరిక :

ప్రముఖ న్యాయ నిపుణులు ఈ 'తూటా న్యాయం'పై తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు. "నేరస్థులు చట్టం కంటే గొప్పవారు కాదు, కానీ చట్టాన్ని అమలు చేసేవారు కూడా చట్టానికి లోబడే ఉండాలి" అని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్ సంస్కృతి కొనసాగితే, భవిష్యత్తులో రాజకీయ ప్రత్యర్థులు, నిరపరాధులు కూడా దీనికి బలి అయ్యే ప్రమాదం ఉంది. న్యాయ ప్రక్రియ పై ప్రజలకు విశ్వాసం కలిగించాలంటే, న్యాయస్థానాలు నిర్భయంగా, స్వతంత్రంగా దర్యాప్తును పర్యవేక్షించాలి. రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు, భారత 'రూల్ ఆఫ్ లా' సిద్ధాంతాన్ని నిలబెట్టడానికి న్యాయ వ్యవస్థకు లభించిన ఒక అవకాశం. హైకోర్టు జోక్యం చేసుకుని, దర్యాప్తులో ఎలాంటి రాజీ లేకుండా చూస్తేనే, ఈ 'వ్యవస్థాగత హత్య' ఆరోపణల వెనుక ఉన్న నిజం బయటకు వస్తుంది. నిందితుడి కుటుంబానికి న్యాయం జరగాలి, చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులకు బీఎన్ఎస్ సెక్షన్ల కింద కఠిన శిక్ష పడాలి. లేదంటే, మన దేశంలో బీఎన్ఎస్ నిజమైన స్ఫూర్తిని చంపినట్టే అవుతుంది.

26-10-25 Samayam_Layout 1 10/27/2025 10:14 PM Page 6



# మహిళా సాధికారత కు చదువు తొలి అడుగు

- రాజకీయ అధికారంతో సంపూర్ణం
- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి
- ( సమయం ఇంటర్వ్యూలో ...)



**ఖమ్మం అక్టోబర్ 27 : ( సమయం న్యూస్ )** మహిళా సాధికారతకు చదువు తొలి అడుగు , రాజకీయ అధికారంతో అది సంపూర్ణమవుతుందని సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయం ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. మహిళలు అందరూ చదువు మీద శ్రద్ధ పెడితే సాధికారత సమూ పార్జించేందుకు అవకాశాలు ఏర్పడతాయి అని తెలిపారు. చదువు మహిళలలోని సృజనాత్మకతను , ప్రతిభను ఆవిష్కరింప చేస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా వారి అభిజాత్యాన్ని , భవిష్యత్తును కాపాడుతాయని వివరించారు. ఒక స్త్రీ చదువుకుంటే ఆ కుటుంబం మె- ౦త్తం చదువుకున్నట్లే అని చెప్పారు. ఒక స్త్రీ చదువుతో ఒక కుటుంబం ఏ విధంగా ప్రభావితం అవుతుందో అదేవిధంగా మహిళలు మొత్తం చదువుకుంటే ఆ సమాజం కూడా అంతే ప్రభావితం అవుతుందని వెల్లడించారు. చదువు బి రాజకీయ అధికారం ఈ రెండు మహిళ సాధికారత కల్పిస్తాయన్నారు. ఈ అంశం లో మహిళల పాత్ర అంతటి ప్రాముఖ్యత ఎందుకు వహిస్తుందన్న ప్రశ్నకు ... మహిళల దృష్టి కోణం , పురుషుల దృష్టి కోణం వేర్వేరు , మహిళల దృష్టి కోణం తీక్షణంగా , విశాలంగా ఉంటుందన్నారు. ఒక సమస్య తలెత్తితే ఆ సమస్య మూలాలలోకి మహిళల దృష్టి వెళు తుందన్నారు. అలాగే ఆ సమస్యను పరిష్కరించే సామ ర్థ్యాన్ని కూడా మహిళలకు ప్రత్యేకంగా ఉంటుం దన్నారు.తల్లిదండ్రులు తమ బాలికలను , భర్తలు తమ భార్యలను చదువుకొనేందుకు ప్రోత్సహించాలని సూచిం చారు. ఒక ఎమ్మెల్యేగా ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏకైక మహిళ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మీరు , మీ తరఫున మహిళా దృష్టి కోణం నుండి మహిళా సాధి కారతకు ఎటువంటి కృషి చేస్తున్నారని అడిగిన ప్రశ్నకు సమాధానంగా తాను ఎమ్మెల్యేగా విజ యం సాధించిన అనంతరం మహిళల సాధికారతకు ఎలాంటి అవకాశాన్ని జార విడవకుండా కృషి చేస్తున్నానని తెలుపుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలో నలుగురు మహిళలు కౌన్సిలర్ లుగా , వైస్ చైర్మన్ గా మహిళ ను రాజకీయ ప్రాతినిధ్యం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను అనుసరించి ఎంపీపీ , జడ్పిటిసి పదవులు సైతం మహిళ మణులకే దారా దత్తం కానున్నాయని అన్నారు. ఇప్పటికీ పురుషాధిక్యత ప్రభా వం కొనసాగుతూనే ఉందని అయిన ప్పటికీ మహిళలు అన్ని రంగాలలో విస్తరించుకొని అభివృద్ధి పథంలో ముం దుకు పోతున్నారని , సొంతంగా నిర్ణ యాలు తీసుకొని మహిళలు చేపట్టే ఏ పనైనా దూరదృష్టితో ఉంటుందని పేర్కొన్నారు. తన గురిం చి చెబుతూ తన పుట్టినిల్లు కర్నూల్ , తాను ఊపిరితిత్తుల డాక్టర్ నని , రాజకీయ ప్రస్థానం కోసం తను వైద్య వృత్తి కి రాజీనామా చేశానని , మెట్టినిల్లు చేరుకొని , సత్తుపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించి , అటు కుటుంబ ఇటు రాజకీయ బాధ్యతలు నిర్వహిస్తున్నానని ఇంటర్వ్యూ ను ముగిస్తూ .... తన భర్త డాక్టర్ మట్టా దయానంద్ సలహాలు , సూచనలు , కుటుంబ సభ్యుల సహకారం , ప్రజల ఆధారాభిమానాలు , పార్టీ నాయకులు, కార్యకర్తల బలం తనను ముందుకు నడిపిస్తున్నాయని తెలిపారు.

# ముస్లిం మైనార్టీ కి డీ సీ సీ పదవి దక్కేనా ?

- ముగ్గురు మంత్రుల ప్రాతినిధ్యం ....
- న్యాయం చేకూర్చేనా ?
- సీఎం రేవంత్ రెడ్డి ...
- సామాజిక న్యాయం జరిగేనా ?
- రంగంలో జహీర్ అలీ



**ఖమ్మం , అక్టోబర్ 27 :( సమయం న్యూస్ )** ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల నియామఖం కోసం దరఖాస్తులను ఆహ్వానించిన నేపథ్యంలో .... ముస్లిం మైనార్టీ అభ్యర్థికి డీ సీ సీ అధ్యక్ష పదవి దక్కేనా ? జిల్లాకు సంబంధించి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న మైనార్టీ వర్గానికి న్యాయం చేకూర్చేనా ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా సామాజిక న్యాయం జరిగేనా ? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముగ్గురు మంత్రులలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్ట విక్రమార్క మాత్రమే మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో సాగుతూ వస్తున్నారు తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొంతకాలం క్రితం ఈ ఇద్దరు మంత్రులు తమతో పాటు పార్టీలో వచ్చిన తమ అనుచర గణానికే పదవులు ఇప్పించుకున్నారని విమర్శలు ఉ న్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి అన్ని వర్గాలకు వరించినా, 70 సంవత్సరాల కాలంలోముస్లిం మైనార్టీ కి మాత్రందక్కలేదు. ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల ఓటు బ్యాంకు గణనీయంగాఉన్నప్పటికీ.. ముస్లిం మైనార్టీలు కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే మిగిలిపోతున్నారు .. అనేది వాస్తవం. ఇప్పుడు అవకాశం వచ్చినా కూడా ముస్లిం మైనార్టీ కి పదవి లభించే అవకాశాలపై అనేకఊహ గానాలు చెలరేగుతున్నాయి. ప్రస్తుతం ఒక మైనార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడుగా కొనసాగుతున్నాడు. కాగా ఆయ మంత్రుల అనుచరులు సైతం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కైవసం చేసుకునేందుకు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా సుదీర్ఘ అను భవాన్ని , 1994లో ఖమ్మం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన మహమ్మద్ జహీర్ అలీ సైతం జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకొని , రంగంలో ఉన్నారు. జహీర్ అలీ కాంగ్రెస్ పార్టీలో 50 సంవత్సరాల సీనియార్టీతో పాటు 50 సంవత్సరాల న్యాయవాద వృత్తి , తొలి తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన 1969లో ఆ ఉద్యమ నిర్మాణ నిర్మాణకర్తలలోఒకడిగా ఉన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడిగా , జమియత్ ఉ లేమా ఏ హింద్ జిల్లా అధ్యక్షుడిగా పుష్కరం పాటు పనిచేసిన గుర్తింపు కలిగిన వ్యక్తిగా జిల్లా ప్రజలకు సుపరిచితులుగా ఉన్నారు. అందరితోసత్సంబం ధాలుకలిగి , వర్గాలకు అతీతంగా అందరివాడులామహ మ్మద్ జహీర్ అలీ... జిల్లాలో పేరుగాంచారు. ముగ్గురు మంత్రులు సహకరిస్తే , సీఎం రేవంత్ రెడ్డి నిజంగానే సామాజిక న్యాయం పాటిస్తే జహీర్ అలీ కి ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్ష పదవి లభిస్తుందని ఆయన అభిమానులు , పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాకాకుండా అందుకు విరుద్ధంగా జరిగిన పక్షంలో.. ఇప్పటికే మంత్రివర్గంలో ఒక ముస్లిం మంత్రి లేకపోవడం , ఒక మైనార్టీ ఎమ్మెల్యేగా ఎన్నిక కాకపోవటం పై లోలోనా అసహనం , అసంతృప్తితో రగిలిపోతున్న ముస్లిం మైనార్టీ వర్గం మెల్ల మెల్లగా కాంగ్రెస్ పార్టీకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఖమ్మం అసెంబ్లీనియోజకవర్గం నుండి తప్పనిసరిగా ముస్లిం మైనార్టీ అభ్యర్థికి అవకాశాన్ని కల్పించేవారు. ఆయన పోయిన తర్వాత ఈ సాంప్రదాయాన్ని స్వస్తి పలికారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలు నెలకొన్న క్రమంలో ముస్లిం మైనార్టీ వర్గాలు బలంగా ఉన్న జిల్లాలలో ఖమ్మం జిల్లా ఒకటి. కాబట్టి ఇక్కడ ముస్లిం మైనార్టీ కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని అధిష్టానం పరిశీలనలో ఉందనే సమాచారం. అదే నిజమైతే మహమ్మద్ జహీర్ అలీ కి ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి లభించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం , అక్టోబర్ : 27: ( సమయం న్యూస్ )** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి ఎద్యు ఐకాన్ అవార్డు అందుకున్న భాశెట్టి వెంకటేశ్వర్లు




**వరంగల్ అక్టోబర్ 27. (సమయం న్యూస్) :** స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ మరియు నేష నల్ ఇండిపెండెన్స్ స్కూల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని హోటల్ మారియట్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఎద్యు ఐకాన్ -2025 అవార్డును తెలంగాణ రాష్ట్రం లోని వరంగల్ జిల్లా అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన సన్ రైస్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీ బాశెట్టి వెంకటేశ్వర్లు గారు వైజాగ్ ఎం.పి ఎం.భరత్ గారి చేతులమీదుగా అందు కున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.గత 20 సంవత్సరాలనుండి ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్,లాయర్, టీచర్లు గా తీర్చి దిద్దిన ఘనత వెంకటేశ్వర్లు గారికి చెందుతుంది. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో, ఒక ప్రణాళిక ప్రకారం, అంకితభావంతో పనిచేసి విద్యార్థుల అభివృద్ధికి పునాదులు వేసినట్లు తెలిపారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం పట్ల మరింత బాధ్యతను పెంచిందని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) అధ్యక్షులు సాదుల మధుసూదన్, నిసా జాతీయ అధ్యక్షులు కులభూషణ్ శర్మ గారు పాల్గొన్నారు. ఈ అవార్డు అందుకున్న భాశెట్టి వెంకటేశ్వర్లు గారిని ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎన్. రమేష్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి, రాష్ట్ర సలహాదారు భూపాల్ రావులు అభినందించారు.

# సమాజంలో శాంతి ఐక్యత పెంపొందాలి

- కాళీమాత పూజలో పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 27(సమయం న్యూస్) :** సమాజంలో శాంతి ఐక్యత పెంపొందించేందుకు భక్తి భావం తోడవుతుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో జై మహాకాళి పూజా కమిటీ ఆధ్వర్యంలో కాళీమాత ప్రత్యేక పూజా మహోత్సవం శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కాళీమాత పాదసేవ చేసి ఆశీర్వాదం పొందారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి కాళీమాత మూర్తికి పూజలు అర్పించి, దీపారాధన చేశారు.భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంలో ఇలాంటి పూజా కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మాత కాళీ దైవ శక్తిని స్మరించుకుంటూ సమాజంలో శాంతి, ఐక్యత నెలకొనేలా ప్రార్థించారు.నిర్వాహకులు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఈ పూజలకు స్థానికులు, భక్తులు విస్తృతంగా హాజరై భక్తి తరంగాలను నింపుతారని తెలిపారు. గౌతమ్ నగర్ పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది మహిళలు, యువతులు, పిల్లలు పాల్గొని ఉత్సాహంగా పూజలు చేశారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో జై మహాకాళి పూజా కమిటీ అధ్యక్షుడు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# మల్లం రాజు వర్ధంతిలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 27 :** కోల్గూర్ మాజీ సర్పంచ్ మల్లం రాజు మొదటి వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మల్లం రాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మల్లం రాజు కొలుగూరు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు రాజకీయాలలో తనదైన ముద్రవేశారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ మల్లం సుమతి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్ ములుగు మండల అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ బిజెపి జిల్లా సెక్రెటరీ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 :( సమయం న్యూస్ ) :** జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ౹ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన




తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించి నందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్ మరియు సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

● మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి.



**రాయపోల్,అక్టోబర్27:** తమ పిల్లలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు చేపట్టాలని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం రాయపోల్ లో పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో డ్రగ్స్ ఫ్రీ ఇండియా కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏపీఎం యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితుల ఒత్తిడి, కుతుహలం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యువత,విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. తమ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా మహిళా సంఘ సభ్యులు చూసుకోవాలన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ముగ్గురిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి సౌందర్య సీసీలు నాగరాజు, కుమారస్వామి, రోజా, అంజమ్మ, అకౌంటెంట్, ఆపరేటర్ రేఖ, వివో ఏలు నర్సింలు, సుభద్ర, భాను, విజయ, అంగన్వాడి టీచర్ రేఖ, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్నఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**వరంగల్ అక్టోబర్ 27. (సమయం న్యూస్) :** ఆగమైన ఆటో డ్రైవర్ అన్నలకు అండగా BRSపార్టీఆటో అన్నల కోసం ఆటోలో తిరిగి వారి బాధలు తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు,LB నగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి గారుగతంలో పెట్రోల్ బంక్ ల వద్ద డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించి ఆటో అన్నలు ఆదుకోవాలని డ్రామా చేసిన ఈ కాంగ్రెస్ వాళ్ళకి ఇప్పుడు ఆ సోయి లేదా?ఇందిరమ్మ రాజ్యంలో.. ఆటోడ్రైవర్ల బతుకు ఆగమైంది. కనీసం పూట గడవక.. పిల్లలు కూడా పస్తులుండే దుస్థితి. కిస్తీలు, ఇంటి కిరాయిలు కట్టలేక రోడ్డున పడి విలవిలలాడుతున్నారు. కుటుంబాలను పోషించలేక ఆటో డ్రైవర్లు పిట్టల్లా రాలిపోతున్నరు. ఇప్పటికే 161 మంది ఆటో డ్రైవర్లను పొట్టనపెట్టుకున్న రాక్షస పాలన ఈ ప్రభుత్వం లో నడుస్తుంది. ఇంత మంది బలవన్మరణాలకు పాల్పడినా ఈ సర్కారులో చలనం లేదు. కనీస మానవత్వం లేదు. ఇంకెంతమంది ఆటో డ్రైవర్లను ఈ ప్రభుత్వం బలితీసుకుంటది. చనిపోయిన కుటుంబాలకైనా సాయం చేస్తది అనుకుంటే.. అదీ లేదు.

ఫ్రీ బస్సు స్కీంతో మహిళలు కొట్టుకుంటున్నరు. ఆటోడ్రైవర్లు తిట్టుకుంటున్నరు. ప్రతి ఆటో డ్రైవర్ కి ఏడాదికి 12 వేలు ఇస్తానన్నడు. రెండేళ్లు కావస్తున్నా ఇచ్చింది గుండుసున్నాఇప్పటికి ప్రతి ఆటో డ్రైవర్ కు అక్షరాలా 24 వేల రూపాయలు బాకీ ఉంది

రాష్ట్రంలో 5.14 లక్షల ఆటోలున్నై..

లెక్కకడితే.. ప్రభుత్వం పడ్డ బాకీ రూ. 1500 కోట్లు.

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ఆటోడ్రైవర్లకు 15 వేలు ఇస్తుంటే.. ఈ కాంగ్రెస్ సర్కారుకు ఏం రోగమొచ్చింది.

ఏపీలో హామీ ఇవ్వకున్నా ఆదుకున్నరు. ఇక్కడ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి కూడా మోసం చేసింద్రు.

గతంలో ఈ మోసపూరిత కాంగ్రెస్ పెట్రోల్ ధరలు పెరిగినప్పుడు పెట్రోల్ బంక్ ల వద్ద ధర్నాలు చేసి రాష్ట్ర వాటా లో నుండి డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించి ఆటో అన్నలను ఆదుకోవాలని పలికిన వీళ్ళు మరీ ఇప్పుడు ధరల తగ్గించి ఆదుకోవచ్చు కదా?

సంక్షేమ బోర్డు, కార్పోరేషన్ పెడ్తామన్నరు. ఆటో నగర్ కడ్తనన్నరు. ఏదీ పెట్టలే.. ఏదీ కట్టలే..50 శాతం చలాన్లు మఫీ చేస్తమన్నరు. ఇప్పుడు ఎక్కడికక్కడ చలాన్లు వేసి ఆటో డ్రైవర్లను కాల్చుకు తింటున్నరు. పంపకాల కోసం కేబినెట్ మీటింగ్ లు పెట్టుకుంటున్నరు తప్ప..పథకాల ఇచ్చేందుకు కాదు..కేసీఆర్ గారి హయాంలో అసంఘటిత







రంగకార్మికులకు 5 లక్షల ప్రమాద బీమా కల్పించారు.

ఇప్పుడు కనీసం ప్రీమియం కట్టకపోవడంతో ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా దిక్కు లేదు.

తెలివిలేని కాంగ్రెస్ సర్కారు..

అటు ఆర్టీసిని దివాలా తీసింది. ఇటు ఆటోడ్రైవర్లను రోడ్డున పడేసింది. ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలి. హాఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఈ మరణమృదంగం మోగకుండా చర్యలు తీసుకోవాలి. ఆటో డ్రైవర్ల సంఘటిత శక్తిని ఈ సర్కారు తక్కువగా అంచనా వేస్తున్నది. ఆటోడ్రైవర్ల ఉసురు తగిలి ఈ సర్కారు మట్టికొట్టుకుపోతది. జూబ్లీహిల్స్ నుంచే కాంగ్రెసోళ్ల పతనం షురూ కానుంది.

# బస్సు,కారు ఢీ ముగ్గురికి తీవ్ర గాయాలు.




**రాయపోల్,అక్టోబర్27,**బస్సు, కారు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం రాయపోల్ హై స్కూల్ దుర్గమ్మ గుడి మూలమలుపు వద్ద ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం బొమ్మదేవన్ పల్లి గ్రామానికి చెందిన భరద్వాజ్ శంకర్రావు వైద్యులుగా పనిచేస్తున్నారు. భార్య స్వప్న తో పాటు అనంతరావు లు ముగ్గురు కలిసి %ూ 11 1623 హుండాయ్ కారులో గజ్వేల్ నుండి రామాయంపేట వైపు వస్తుండగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో కు చెందిన 36 0027 గల ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా వచ్చి మండల కేంద్రం రాయపోల్ హై స్కూల్ దుర్గమ్మ గుడి వద్ద ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన పోలీసులు, స్థానికులు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం వెంటనే 108 వాహనం ద్వారా గజ్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు.

● సిపి ఏస్.ఎం విజయ్ కుమార్.




**రాయపోల్,అక్టోబర్27:**మైనర్లు వాహనాలు నడపడం, వారిని ప్రోత్సహించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిపి ఎస్.ఎం.విజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని బేగంపేట, రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ ఇతర మతపదార్థాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి గంజాయి రహిత జిల్లాకు కృషి చేయాలన్నారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేసే కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, వితౌట్ డ్రైవింగ్ లైసెన్స్ నడిపే వాహనదారులపై దృష్టి సారించాలన్నారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాలకు సంబంధించిన విపిఓ లు రెండు,మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని బ్లూ కోర్స్ ,పెట్రో కార్, విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల రక్షణ దేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎసిపి నర్సింలు, తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై మానస, దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్, బేగంపేట ఎస్సై మైపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కు అండగా "షీ" టీమ్

● బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన

● పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు

**దోమ మండలం,అక్టోబర్,27(సమయం న్యూస్) :** మహిళల భద్రత కోసమే "షీ" టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. సోమవారం దోమ మండల కేంద్ర లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో దోమ ఎస్ఐ వసంత్ కుమార్ జాదవ్, కళా బృందం ఇంచార్జ్ అశోక్ సమక్షంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను




సంప్రదించాలనిఅన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవిదంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమరవాణాతోపాటుమద్యపాననిషేధంఅంతేకాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సి పాల్ కె. రాములు, అద్యాపక బృందం తోపాటు "షీ" టీమ్ సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఖీలా వరంగల్ కోటను సందర్శించిన కేంద్ర పురావస్తు శాఖ మాన్యు మెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం.



**వరంగల్ అక్టోబర్ 27. (సమయం న్యూస్) :** కేంద్ర పురావస్తు శాఖ మాన్యుమెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం కిలా వరంగల్ కోటను సందర్శించారు మరియు వారి వెంట కేంద్ర పురావస్తు శాఖ హైదరాబాద్ సర్కిల్ సూపర్డెంట్ నిహాల్దాస్ మరియు అసిస్టెంట్ సూపర్డెంట్ రోహిణి డిప్యూటీ ఇంజనీర్ కృష్ణ చైతన్య గోల్కొండ కన్జర్వేషన్ అసిస్టెంట్ మల్లేష్ వరంగల్ సబ్ సర్కిల్ సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ అజిత్ కన్జర్వేషన్ అసిస్టెంట్ చంద్ర తేజ కోటను సందర్శించారు

## ప్రజావాణి కార్యక్రమానికి ప్రధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ లింగ్యనాయక్



**వికారాబాద్,అక్టోబర్,27(సమయం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ సుధీర్ తో పాటు డి ఆర్ ఓ మంగీ లాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్య లు , ఇతర సమస్యలపై సంబంధించి పిర్యాదు లు వచ్చాయన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో వాసు చంద్ర , తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల కష్టాలు మా పోరాటానికి దిశ!



**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ అక్టోబర్ 27 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తెలుసుకునేందుకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆటో కార్మికులను కలిశారు. ఆటో మీటర్ రేట్లు పెరిగిన పెట్రోల్ ధరలు, రోజువారీ ఆదాయం తగ్గిపోవడం పోలీసుల వేధింపులు వంటి అంశాలను ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే గారికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. ఆటో డ్రైవర్ల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు

## ఛఠ్ పూజా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 27(సమయం న్యూస్) :** కార్తీకమాసం సందర్భంగా ఉత్తర భారతీయులు సూర్య భగవానునికి నిర్వహించే ఛఠ్ పూజా కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా పోలీసు అధికారి శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ గారు సోమవారం పరిశీలించారు. పటాన్‌చెరు–చాకి చెరువు, బొల్లారం బతుకమ్మ చెరువు, సూర్య దేవాలయం వద్ద పూజా కార్యక్రమాలు సజావుగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, లైటింగ్, సీసీ కెమెరాల ఏర్పాట్లు, తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, లాలూ నాయక్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు.



**వికారాబాద్, అక్టోబర్,27(సమయం న్యూస్)**

సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో అయి ల్ ఫామ్ సాగు అవగాహనా సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెరిగేలా ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లా లో 2500 ఎకరాలలో పంట సాగు లక్ష్యం గా ఉందని,సాగు కోసం రైతులను గుర్తించి అవగాహన కల్పించాలని, సబ్సిడీలు, అంతర పంటల ఆదాయం, డ్రిప్ రాయితీలు తదితర వివరాలను రైతులకు తెలియజ యాలని అధికారులకు సూచించారు. విజయవంతమైన రైతులను రోల్ మోడల్‌గా చూపించి, బ్యాంకులు, ఉపాధి హామీ పథకం ద్వారా సహకారం అందించాలని తెలిపారు. జిల్లాలో అయిల్ ఫామ్ పంటల సాగు ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా అమలు చేయాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆధునిక సాగు పద్ధతులు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు తదితర వంటి సదుపాయాలను సమర్థవంతంగా అందించాలన్నారు. తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులకై రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు. వర్గాల వారీగా రాయితీలు అందుబాటులో ఉండటంతో, రైతులు సాగు ఖర్చు తగ్గించుకుని ఆదాయం పెంచుకునే అవ కాశం ఉందన్నారు. ప్రతి నెలకు ఒకరోజు రైతు వేదికలో మండల స్థాయి అధికారులు సంబంధిత శాఖలతో రైతుల సమావేశాలు నిర్వహించి, పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు,రైతులకు లబ్ధి చేకూరేలా గ్రామ స్థాయిలో కార్యాచరణను సమర్థవ ంతంగా అమలు చే యాలని ఆదేశించారు. ఉద్యాన వన శాఖ అధికారి అయిల్ ఫామ్ పంటల సాగు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తా ర్, వ్యవసాయ అధికారి రాజా రత్నంకో ఆపరేటివ్ అధికారి నాగార్జున, చైర్మన్లు, ఉద్యానవన,వ్యవసాయ శాఖ, మం డల స్థాయి అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాల కార్యదర్శులు, పాల్గొన్నారు.

## బొల్లారంలో ఛట్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 27 (సమయం న్యూస్):** ఉత్తర భారతీయులు ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఛట్ పూజా వేడుకలు బొల్లారంలో సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, దేవి ఛట్ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తర భారతీయ సహోదరులకు ఛట్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. మినీ ఇండియా గా పేరుగాంచిన పటాన్ చెరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సఖ్యసమాజంగా జీవిస్తున్నారని, వారందరి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గానికీ సమాన ప్రాధాన్యత లభిస్తోందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో నివసించే ప్రతి ఒక్కరూ స్థానికులేనని, అందరి అభివృద్ధి కోసం సమానంగా శ్రమిస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కోలాన్ బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 70 లక్షల రూపాయలతో ఎస్సీ హాస్టల్ నూతన భవనం మంజూరు



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 27 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం శుభవార్త అందించింది. గత కొన్ని రోజులుగా హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా గారికి తెలియజేయడంతో, ఆయన పరిశ్రమ ప్రతినిధులు మరియు ఉన్నతాధికారులతో సమీక్షించి 70 లక్షల రూపాయల %జూ=% నిధులతో నూతన భవనం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో సోమవారం పాత భవనాన్ని తొలగిస్తూ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నూతన భవనం మంజూరై విద్యార్థుల వసతి సమస్య పరిష్కారమవుతుందని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, నాయకులు మేదరి శంకరయ్య, గోకర్ వెంకటేష్, యనగండ్ల నరేందర్, పల్నాటి భాస్కర్, శ్రీనివాస్ యాదవ్, బాల్ రెడ్డి, ఎర్రవల్లి ప్రవీణ్, యాదిరెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, విద్యార్థులు జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి మరియు పరిశ్రమల ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సబ్బండ వర్గాల సంస్కృతికి ప్రతీక పటాన్ చెరు

- అన్ని వర్గాలను గౌరవించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజలది
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- అంగరంగ వైభవంగా ఛట్ పూజ ప్రారంభం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి సాకి చెరువు కట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, అక్టోబర్ 27 (సమయం న్యూస్) :** అన్ని వర్గాల ప్రజలను గౌరవించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజలదని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎ మ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ విభిన్న సంస్కృతి సాంప్రదా యాలకు నిలయం పటాన్ చెరు నియోజకవర్గము అన్నా రు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభు త్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందజేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజలతో సమానంగా అన్ని రాష్ట్రాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. భగవంతుడి కృపతో వచ్చే సంవత్సరం చట్ పూజ లోపు సాకి చెరువు కట్ట పైన సూర్య భగవాన్ దేవాలయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సూర్య భగవానుడి పూజల కోసం ప్రత్యేక ఘాట్ సైతం నిర్మిస్తామని తెలిపారు. అనంతరం ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, వివిధ రాష్ట్రాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



26-10-25 Samayam_Layout 1 10/27/2025 10:14 PM Page 9



# ఘనంగా ఛర్ పూజ మహోత్సవ వేడుకలు

● **బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్..**



**రంగారెడ్డి అక్టోబర్ 27 సమయం న్యూస్ ప్రతినిధి. :** హఫీజ్ పేట్ విలేజ్,గంగారం, నలగండ్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన ఛర్ పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆ సూర్య భగవానుడికి నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొని ఆశీస్సులు పొందిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యక్ష దైవంగా భూమీ మీద మనుగడ కల్పిస్తున్న సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలుపుతూ పూజనే ఛర్ పూజ కార్యక్రమమని.మన ఆయుస్సుకు, ప్రకృతి, జీవ జాతులు, పశుపక్ష్యాదులు ఇలా



అన్ని భూమి మీద ఉండే ప్రతి ఒక్కరికి మనుగడ కల్పిస్తున్న సూర్య భగవానుడికి ఇలా కృత్షతలు తెలియజేయడం చాలా సంతోషకరమైన సంప్రదాయమన్నారు, మనందరికి ఆరోగ్యం, విజయం, దీర్ఘాయువు ఆ సూర్య భగవానుడు అందించాలని కోరుతూ ఛర్ పూజ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారుమహేష్ యాదవ్ ,రాధాకృష్ణ యాదవ్ శ్రీనివాస్,దేవాల్ యాధావ్,నంద`గోపాల్ యాదవ్ పవన్ ,రాజేష్ ,సత్యనారాయణ రాజు, నాగరాజు, పాల్గొన్నారు

# రాష్ట్రంలో వారి ధాన్యం,పత్తి కొనుగోలు ప్రక్రియ సామర్థవంతంగా నిర్వహించాలి

**-మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**





**వికారాబాద్, అక్టోబర్,27(సమయం న్యూస్) :** రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతోవరి ధాన్యం,పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ యాప్ లో కౌలు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టిఫిన్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు చర్యలు చేపట్టాలని, కపాస్ కిసాన్ యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవిన్యూ అదన కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ మోహన్ కృష్ణ, సివిల్ సప్లై అధికారి సుదర్శన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- **కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ**
- **పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు**
- **ప్రశాంత వాతావరణంలో**
- **పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా**
- **భారీ పోలీసు బందోబస్తు**



**నిజామాబాద్ అక్టోబర్27( సమయం న్యూస్).:** నిజామా బాద్, అక్టోబర్ 27 : మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం నిజామాబాద్ నగర శివారులోని భారతీ గార్డెన్ లో లాటరీ పద్దతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 102 మద్యం షాపులకు గాను మొత్తం 2786 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భారతీ గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.

# నగదు భారీష్ పేరుతో అమాయకులను మోసం..నిందితులు అరెస్ట్




**రంగారెడ్డి అక్టోబర్ 27 సమయం న్యూస్ ప్రతినిధి.:** డబ్బును ఎలాగైనా సంపాదించాలని లక్ష్యాన్ని పెట్టుకున్న ఓ పథకం పన్నారు. పూజలు ప్రజలను మోసం చేసి ఫలానా పూజ చేస్తే మీకు డబ్బు ఎక్కువగా అవుతుందని నమ్మించిన ఘనుల ఉదాంతం ఇలా ఉంది.గండి మైసమ్మ ఎక్స్ రోడ్ మహావీర్ కాంప్లెక్స్ వద్ద సంఘటన జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఇది గుర్తించిన మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిందితుల ఆచూకీ కోసం గాలింపు ముమ్మరం చేశారు. నిందితులు మహమ్మద్ ఇర్ఫాన్. గుగులోతు రవీందర్. కవిర సాయిబాబా. ఠాకూర్ మనోహర్ సింగులను సాయంత్రం గండి మైసమ్మ వద్ద అరెస్టు చేశారు. గతంలో అనేక కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు. పూజల చేయిస్తూ ప్రజల దగ్గర కుంకుమ పసుపు. స్వీట్లలో మత్తుమందులు కలిపి వారు మూర్తి పోయిన తర్వాత ఇలాంటి ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే పోలీసులు స్పందించి ఈ ముఠా నువ్వు గుర్తుకు చేసి వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

# నవీన్ యాదవ్ గెలుపుతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదం

**- సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి**



**పటాన్ చెరు, అక్టోబర్ 27 (సమయం న్యూస్):**జూబ్లీహిల్స్ పై ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదం పడుతుందని ఐఎన్టీయూసీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సాధిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కోల్కురి నర్సింహారెడ్డి, పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ, "బీసీ వర్గానికి చెందిన యువ నాయకుడు నవీన్ యాదవ్ గారిని గెలిపించడం ద్వారా బడుగు, బలహీన, పేద మరియు మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి దోహదపడతాం" అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, డబుల్ బెడ్రూం గృహాలు, యువతకు ఉద్యోగ నియామకాలు వంటి అనేక సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.ఆ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదేనని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, కార్మికుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గారులు కట్టుబడి ఉన్నారని చెప్పారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, భవన నిర్మాణ రాష్ట్ర మరియు కాంగ్రెస్ నాయకులు రవి గౌడ్, సురేష్ యాదవ్, విక్రమ్ గౌడ్, సహదేవరెడ్డి, ముక్తార్, ఫయూమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి పూర్తి అయ్యింది

● **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

● **59 మద్యం షాపులకు గాను 1808 మంది టెండర్లు వేయడం జరిగింది**



**వికారాబాద్ జిల్లా, అక్టోబర్,27(సమయం న్యూస్) :** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయ్యింది. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జిల్లాలోని 59 మద్యం షాపులకు లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో మద్యం షాపుల కేటాయింప ప్రక్రియ సజావుగా జరిగింది.జిల్లాలోని 59 మద్యం షాపులకు గాను 1808 మంది టెండర్లు వేయడం జరిగింది.ఇందులో వికారాబాద్ సర్కిల్ లో 12, తాండూర్ 18, పరిగి 15, కొడంగల్ 8, మోమినిపేట్ 6 మద్యం షాపులకు టెండర్లు తీసుకోవడం జరిగింది.మద్యం షాపుల కేటాయింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి,ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.విజయభాస్కర్, అబ్కారీ, పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొడుకు చేతిలో తల్లి హత్య

**కొత్తపల్లి మండలం, అక్టోబర్,27(సమయం న్యూస్) :** కొడుకు చేతిలో తల్లి హత్యకు గురైన సంఘటన నారాయణపేట జిల్లా కొత్త పల్లి మండలంలో చోటుచేసుకుంది. కొత్తపల్లి మండలం గోకుల్ నగర్ గ్రామానికి చెందిన చాకలి భీమమ్మ భర్త పేరు మొగులప్ప వయసు 58 సంవత్సరాలు. ప్రస్తుతం తన చిన్న కొడుకు అయినా రామకృష్ణతో కలిసి గోకుల్ నగర్ లో ఉన్న తన ఇంటిలో నివాసం ఉంటుంది. సోమవారం తన ఇంటిలో శవం అయి ఉండగా తన రెండో కొడుకు అయినా గోపాల్ చూసి తన తమ్ముడు రామకృష్ణ కొట్టి చంపాడు అనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

26-10-25 Samayam_Layout 1 10/27/2025 10:14 PM Page 10



## మద్యం షాపుల లక్కీడ్రా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో నిర్వహణ




**కుమ్రం భీం ఆసిఫాబాద్ అక్టోబర్27( సమయం న్యూస్). :** మద్యం షాపుల కేటాయింపుల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో షాపులను లక్కీ డిప్ ద్వారా కేటాయించారు.జిల్లాలో 32 మద్యం షాపులు ఉండగా 25 షాపులకు లక్కీ ద్వారా కేటాయిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి "జ్యోతి కిరణ్ తెలిపారు.మిగిలిన ఏడు షాపులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్కీ పద్ధతిన కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీడ్రా నిర్వహణ

- కలెక్టర్ ప్రావీణ్య
- జిల్లాలో 101 షాపుల కేటాయింపుకు 4,432 దరఖాస్తులు




**సంగారెడ్డి అక్టోబర్27( సమయం న్యూస్) :** నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ సోమవారం సంగారెడ్డి పట్టణంలోని జె.ఎస్.ఆర్. గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %-% జిల్లాలోని 101 మద్యం షాపుల కేటాయింపుకు గాను మొత్తం 4,432 దరఖాస్తులు అందాయి.100 మద్యం షాపులకు సంబంధించి ఒక్కో షాపు వారీగా దరఖాస్తుదారులను ఆహ్వానించి, వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. 100 షాపుల కేటాయింపు పూర్తయింది. ఈ కార్యక్రమం మొత్తం ఫోటో, వీడియో చిత్రీకరణతో సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. షాపు నంబర్%-%24 కు సంబంధించి తక్కువ దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు రీ%-%నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్సైజ్అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, సూపరింటెండెంట్ నవీన్ చంద్ర , ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల కేటాయింపుకు లక్కీడ్రా నిర్వహణ

- పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ అక్టోబర్27( సమయం న్యూస్). :** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపుకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని లక్కీ డ్రా ద్వారా 47 మద్యం షాపులను కేటాయించారు. మొత్తం 991 దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఒక్కో షాపుకు సంబంధించిన దరఖాస్తుల ఆధారంగా టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా డ్రా తీశారు. డ్రా ప్రారంభం నుండి ముగింపు వరకు ఫోటో, వీడియో చిత్రీకరణ జరిపి, పూర్తి పారదర్శకతతో ప్రక్రియ పూర్తి చేశారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా డ్రా కొనసాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాగింది.లక్కీ డ్రాలో ఎంపికైన వారికి నిర్ణీత లైసెన్స్ ఫీజు చెల్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేదికపైనే కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్, ఎక్సైజ్ సిబ్బంది, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ అక్టోబర్27( సమయం న్యూస్) :** జిల్లాలో నవజాత శిశువుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన నూతన శిశు సంరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్ స్థాయికి తగ్గించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరింత అంకితభావంతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో గిరిజన ప్రాంతం అధికంగా ఉండటం, పలు భౌగోళిక, సామాజిక సవాళ్లు ఉన్నా వైద్య బృందం అహర్నిశ లు కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటికే వైద్య శాఖ చేపడుతున్న చర్యల వలన మాత, శిశు, బాల మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. ప్రతి ప్రసవ కేంద్రంలో, ప్రతి జనన సమయంలో నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. నవజాత శిశు మరణాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఐసీఎంఆర్ కార్యక్రమం లో భాగంగా రిమ్స్ ఆదిలాబాద్, నిలోఫర్, ఏఐఐఎంఎస్ ఆసుపత్రులు, హైదరాబాద్ సహకారంతో ఈ శిక్షణ నిర్వహిస్తున్నారని, ఈ శిక్షణ ద్వారా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ప్రతి శిశువుకూ సమయానికి సురక్షిత సేవలు అందించే నైపుణ్యం పెంపొందించుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి వైద్యుడు, నర్సు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలోకి తీసుకురావాలని, ప్రతి శిశువుకు సమయానికి అవసరమైన ప్రాణరక్షక సేవలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం శిక్షణలో నవజాత శిశు పునరుద్ధరణ, తల్లిపాలు అందించే ఉత్తమ పద్ధతులు, కంగారూ మదర్ కేర్, సంక్రామణ నియంత్రణ విధానాలు వంటి అంశాలపై నిపుణులు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, డా. ధన్నిగై నాథన్, వైద్యులు, నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీల సమస్యలను పరిష్కరించాలి

- జలమండలి ప్రజావాణిలో కార్పొరేటర్ శ్రవణ్ విన్నపం



**మల్కాజిగిరి అక్టోబర్ 27( సమయం న్యూస్) :** ఈరోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ సైనిక్పురి డివిజన్ యొక్క జలమండలి కార్యాలయంలో జరిగినటువంటి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పరిధిలో అనేక చోట్ల భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని అనేక చోట్ల మురికి నీరు రోడ్డుపైకి పొంగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తగిన చర్యలు తీసుకోవాలని జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ గారిని కోరారు. అదేవిధంగా పలుచోట్ల సిల్ట్ ఎత్తివేత,పాడైపోయిన మ్యాన్ హోల్స్ యొక్క మ-రమ్మత్తులు, మెయింటెనెన్స్ లో చేయాల్సిన మురుగునీటి సమస్యలు తదితర పనులకు కూడా బడ్జెట్ కేటాయించాలని కోరారు. సెకండ్ వాటర్ కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల కొన్ని పెద్ద కుటుంబాలు ఇబ్బందులకు గురైతున్నాయ ని భూగర్భ జలాలు లేకపోవడం వల్ల నీటి అవసరం పెరిగిందని వెంటనే సెకండ్ కనెక్షన్ ఇవ్వాలని కోరారు. మారుతీ నగర్ లో బోర్వెల్ మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. స్పందించిన జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ గతంలో కార్పొరేటర్స్ రెబల్ తమ దృష్టికి తీసుకు వచ్చినటువంటి అన్ని భూగర్భ త్రివేది సమస్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో మంజూరు తీసుకుని పనులు మొదలు పెడతామని అన్నారు. బోర్వెల్ మరమ్మతులు రెండు రోజుల్లో చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి అసెంబ్లీ కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్ , మురళి గౌడ్, సుబ్బారావు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక

- సూర్యాపేట జిల్లాలో 93 షాపులు లక్కీ డ్రా ద్వారా ఎంపిక
- 93 మద్యం దుకాణాలకు 2771 టెండర్ల దాఖలు
- ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మద్యం దుకాణాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.




**సూర్యాపేట అక్టోబర్27( సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025- 27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకాణాలు



ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 27 షాప్ లు,ఎస్సీ లకు 10 షాప్ లు , ఎస్ టి లకు చెందిన 3 షాప్ లు రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26 వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 2771 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. లక్కీ డ్రా లో మద్యం షాపులు పొందిన వారు డిసెంబర్ 1 వ తేదీ నుండి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. మద్యం షాపులు పొందిన వారు నిర్దేశించిన సమయంలో గా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సి ఐ లు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

28-10-25 Samayam_Layout 1 10/28/2025 3:53 AM Page 11



# ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు భారత్ సన్నద్ధం

**సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో బరిలోకి..**

**సిరీస్ కు అందుబాటులోకి జస్ప్రీత్ బుమ్రా**



భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇటీవల జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. తొలి 2 వన్డేల్లో కంగారూలు నెగ్గగా, మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య అక్టోబర్ 29 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. టీ20 సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు ప్రారంభమవుతాయి. అదే సమయంలో మధ్యాహ్నం 1:15 గంటలకు అన్ని మ్యాచ్‌ల టాస్ వేస్తారు. ఇటీవల జరిగిన వన్డే సిరీస్ మ్యాచ్‌లు ఉదయం 9:00 గంటలకు మొదలయ్యేవి. టీ20 సిరీస్‌లో ఇండియా జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జట్టులో కీలకమైన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సిరీస్ కు అందుబాటులోకి వచ్చాడు. విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, సంజు శాంసన్, వరుణ్ చక్రవర్తి వంటి స్టార్ ఆటగాళ్లు టీ20 జట్టులో భాగం కానున్నారు. అయితే, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి కోలుకోని కారణంగా టీ20 సిరీస్‌కు అందుబాటులో లేదు. వన్డే సిరీస్‌లాగే టీ20 సిరీస్‌లోనూ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా మిచెల్ మార్ష్ వ్యవహరించనున్నాడు. అయితే తొలి రెండు టీ20 మ్యాచ్‌లకు ఆసీస్ జట్టును ప్రత్యేకంగా ప్రకటించారు. ఆ తర్వాత మూడో టీ20కి వేరే జట్టును, నాల్గవ, ఐదవ టీ20లకు వేరే జట్టును ప్రకటించారు. ఇందులో జోష్ ఇంగ్లిష్, మార్కస్ స్టోయినిస్, టిమ్ డేవిడ్ అందుబాటులోకి వచ్చారు. అలాగే ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్ కూడా టీ20 జట్టులో ఆడనున్నారు. అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరగనున్న మ్యాచ్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు ఆడనుండగా.. గబ్బా వేదికగా చివరి టీ20 షెడ్యూల్ చేశారు. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, టీ20 సిరీస్ లో ఎలాగైనా నెగ్గాలని భావిస్తోంది.

తొలి టీ20 – అక్టోబర్ 29 – కాన్‌బెర్రా – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

రెండవ టీ20 – అక్టోబర్ 31 – మెల్‌బోర్న్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

మూడవ టీ20 – నవంబర్ 2 – హెూబర్ట్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

నాల్గవ టీ20 – నవంబర్ 6 – గోల్డ్ కోస్ట్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

ఐదవ టీ20 – నవంబర్ 8 – గబ్బా – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు




## శ్రేయస్ అయ్యర్ పక్కటెములకు గాయం

సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ బ్యాటర్ అలెక్స్ కేరీ షాట్ ఆడగా అది మిస్‌టైమింగ్ కావడంతో బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్ నుంచి బ్యాక్‌కి పరిగెత్తిన శ్రేయాస్ అయ్యర్.. డైవ్ చేస్తూ కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్నాడు. అయితే ఈ క్యాచ్‌ను అందుకునే సమయంలో శ్రేయాస్ బలంగా నేలను గుద్దుకోవడంతో.. అతడి పక్కటెముకలకు గాయమైంది. ఫిజియో వచ్ చూడగా.. శ్రేయాస్ తీవ్రమైన నొప్పితో బాధపడుతుండడంతో గ్రౌండ్ నుండి వెళ్లిపోయాడు.ఇక వెంటనే బీసీసీఐ వైద్య బృందం శ్రేయాస్‌ను సిడ్నీలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన వైద్య పరీక్షల్లో.. శ్రేయాస్‌కి అంతర్గత రక్తస్రావం అవుతున్నట్లు రిపోర్టులో వచ్చింది. దీంతో అతన్ని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు పీటీఐ తెలిపింది. ఓ బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయాస్ అయ్యర్ పక్కటెముకల్లో గాయమైంది. రిపోర్టుల్లో అతడికి రక్తస్రావం అవుతున్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని ఐసీయూలో చేర్చాం. కనీసం 2 నుంచి 7 రోజుల పాటు అతడు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంటాడు. రక్తస్రావం ఆగి, ఇన్ఫెక్షన్ కాకుండా ఉంటే అప్పుడు తదుపరి చర్యలు తీసుకుంటారన్నాడు. మరో బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయస్ అయ్యర్ గాయపడిన వెంటనే టీమ్ డాక్టర్, ఫిజియో ఎలాంటి అవకాశాలను తీసుకోలేదు. వెంటనే అతడిని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. లేకపోతే అతడికి ప్రాణాల మీదకు వచ్చి ఉండొచ్చు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. శ్రేయస్ అయ్యర్ ఎంతో ధృఢమైన వ్యక్తి.. అతడు త్వరగా కోలుకుని వస్తాడని చెప్పాడు. నిజానికి శ్రేయాస్ అయ్యర్ మూడు వారాల్లో కోలుకుంటాడని మొదట వార్తలు వచ్చాయి. ఇప్పుడు అంతర్గత రక్తస్రావం జరుగుతుండడంతో అతడు కోలుకునేందుకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో అతడు చాలా కాలం పాటు ఆటకు దూరం అయ్యే అవకాశం కనిపిస్తుంది. ఈ క్రమంలో శ్రేయాస్ అయ్యర్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు.

## దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బావుమా

**భారత్‌తో టెస్ట్ సిరీస్ జట్టు ప్రకటన**



నవంబర్ నెలలో దక్షిణాఫ్రికా భారత్ పర్యటనకు వచ్చి 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లను ఆడనుంది. టెస్ట్ సిరీస్‌తో ప్రారంభం కానుంది, దీని మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు జరుగుతుంది. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు భారత్‌తో జరిగే టెస్ట్ సిరీస్ కోసం తమ జట్టును ప్రకటించింది. టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ రెండో హెూమ్ టెస్ట్ సిరీస్ ఇది, దీనికి ముందు గిల్ అండ్ టీమ్ వెస్టిండీస్‌తో జరిగిన 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2–0తో గెలిచింది. దక్షిణాఫ్రికా తన చివరి టెస్ట్ సిరీస్‌ను పాకిస్తాన్‌తో 1–1తో ముగించింది, మొదటి మ్యాచ్ పాకిస్తాన్ గెలిస్తే, రెండో మ్యాచ్ దక్షిణాఫ్రికా గెలిచింది. టెంబావుమాతో పాటు కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, టోనీ, డీ జోర్జి, జుబేర్ హంజా, సైమన్ హర్మర్, మార్కో యాన్సెన్, కేశవ మహరాజ్, ఎయిడెన్ మార్క్‌రమ్, వియాన్ ముల్డర్, సెనురన్ ముత్తుసామి, కగిసో రబడా, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరినెలు చోటు దక్కించుకున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025–27 ఎడిషన్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. సొంతగడ్డపై జరిగే సిరీస్‌లు గెలిస్తేనే టీమిండియా ఫైనల్ అవకాశాలు మెరుగుపడుతాయి. తొలి రెండు ఎడిషన్స్‌లో ఫైనల్ చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న భారత్.. మూడో ఎడిషన్‌లో తృటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. ఈ ఎడిషన్‌లో సౌతాఫ్రికా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. వరల్డ్ ఛాంపియన్ అయిన సౌతాఫ్రికా.. పాకిస్థాన్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత్‌లో గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతుంది. నవంబర్ 14 నుంచి కోల్‌కతా, 22 నుంచి గువాహతి వేదికగా టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ కోసం ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. వెస్టిండీస్‌తో ఆడిన జట్టునే దాదాపు కొనసాగించే అవకాశం ఉంది.

**దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు**

టెంబా బావుమా (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, మార్కో జాన్సెన్, ఎయిడెన్ మార్క్రమ్, జుబైర్ హంజా, కేశవ్ మహారాజ్, రయాన్ రికెల్టన్, టోనీ డి జోర్జీ, సెనరన్ ముత్తుసామి, ట్రిస్టన్ స్టబ్స్, కోర్బిన్ బోష్, కగిసో రబాడా, కైల్ వెరెన్నే, వియాన్ ముల్డర్, సైమన్ హార్మర్.

## కోహ్లీ, రోహిత్ నాశనం కోరుకున్నారు

**ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు**



సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విఫలమవ్వాలని కొంతమంది కోరుకున్నారని, వారు రిటైర్మెంట్ ప్రకటించాలని భావించారని తెలిపాడు. ఈ ఇద్దరిపై అనవసరమైన నెగటివిటీని క్రియేట్ చేస్తూ విమర్శలు గుప్పించారని మండిపడ్డాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనతో టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ, రోహిత్ తొలి మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు. కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ కాగా.. రోహిత్ తొలి మ్యాచ్‌లో 8 పరుగులకే ఔటయ్యాడు. ఆఖరి మ్యాచ్‌లో ఇద్దరూ అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. రోహిత్(121) సెంచరీతో చెలరేగగా.. కోహ్లీ(74) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన కోహ్లీపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రిటైర్మెంట్ ప్రకటించాలనే మాటలు వినిపించాయి. ఈ విమర్శలపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఏబీ డివిలియర్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. 'ప్రజలు ఏం అనుకుంటున్నారో అర్థం కావడం లేదు. అసలు వారిని ప్రజలు అని పిలవచ్చో లేదో కూడా తెలియదు. క్రీడాకారులు తమ కెరీర్ చివరి దశకు చేరుకోగానే.. బొద్దింకల్లా బొక్కల్లో నుంచి బయటకు వచ్చినట్లు వచ్చి విమర్శలు గుప్పిస్తారు. ఇలా ఎందుకు చేస్తారు? దేశం కోసం, క్రికెట్ కోసం తమ జీవితాన్ని ధారపోసిన ఆటగాళ్లపై ఎందుకు ఇంత నెగటివిటీని పెంచుతారు? వారిని గౌరవించుకోవడానికి ఇదే సరైన సమయం.గత కొద్ది నెలలుగా కోహ్లీ, రోహిత్ చాలా విమర్శలు ఎదుర్కొన్నారు. కారణం ఏంటో తెలియదు కానీ ప్రతీ ఒక్కరు కోహ్లీ, రోహిత్‌లను తక్కువ చేసే ప్రయత్నం చేశారు. నేను కొంతమంది గురించి ఈ వ్యాఖ్యలు చేస్తున్నాను. ఎందుకంటే మెజార్టీ ప్రజలు రోహిత్, విరాట్ కోహ్లీలను ఆరాధిస్తారు. వారి అద్భుతమైన కెరీర్‌ను కొనియాడుతారు. వారి సక్సెస్‌ను సంబరాలు చేసుకుంటారు. వారి సక్సెస్‌ను మరోసారి సెలెబ్రేట్ చేసుకోవడానికి ఇదే అద్భుతమైన సమయం'అని ఏబీ డివిలియర్స్ చెప్పుకొచ్చాడు.



## చెన్నై సూపర్ కింగ్స్ నాయకుడిగా సంజూ శాంసన్!?

వచ్చే ఐపీఎల్‌లో కొన్ని జట్లకు కొత్త కెప్టెన్లు వచ్చే అవకాశం ఉంది. మినీ వేలం తరువాత టీమ్‌లో ఆటగాళ్లను బట్టి.. కొత్త కెప్టెన్ ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లు కచ్చితంగా కెప్టెన్లను మారుస్తారని ప్రచారం జరుగుతోంది. సంజూ శాంసన్ రాజస్థాన్‌ను వీడడం దాదాపు ఖాయమైంది. వచ్చే సీజన్ ఐపీఎల్‌కు అన్ని టీమ్‌లు రెడీ అవుతున్నాయి. మినీ వేలానికి ముందు ప్లేయర్లపై ఓ అంచనాకు రానున్నాయి. కొన్ని టీమ్‌లు కెప్టెన్లను మార్చే అవకాశం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌ను మార్చే అవకాశం లేదు. కమ్మిన్స్ నాయకత్వంలోనే సన్‌రైజర్స్ ఓసారి ఫైనల్స్‌కు చేరుకుంది. కమ్మిన్స్‌ను ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్‌కు పూర్తి నమ్మకం ఉంది. ముంబై ఇండియన్స్‌ను హార్దిక్ పాండ్యా నడిపించనున్నాడు. ఈ సీజన్‌లో పాండ్యా నాయకత్వంలో టాప్–4లో నిలిచింది. 2024 సీజన్‌కు ముందు రోహిత్ శర్మను కాదని.. పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కోల్‌కతా నైట్ రైడర్స్ వచ్చే సీజన్‌కు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ సీజన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అజింక్య రహానే స్థానంలో యువ కెప్టెన్‌ను ఎంపిక చేస్తారని అంటున్నారు. మినీ వేలం తరువాత కెప్టెన్ ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఎలాంటి అంచనాలు లేకుండా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా ఎంపికైన రజత్ పాటిదార్.. తొలిసారి ట్రోఫీని అందించాడు. వచ్చే సీజన్‌కు కూడా రజత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా రాకతో పంజాబ్ కింగ్స్ టీమ్ జాతకం మారిపోయింది. అద్భుతమైన బ్యాటింగ్.. స్ఫూర్తిదాయకమైన నాయకత్వంతో పంజాబ్‌ను ఫైనల్ వరకు తీసుకువచ్చాడు. వచ్చే ఏడాది కూడా అయ్యర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు.ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ సీజన్‌లో అక్షర్ పటేల్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. మినీ వేలం తరువాత ఢిల్లీ కూడా కెప్టెన్సీ విషయంలో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. రుతురాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా కొనసాగించాలా.. వద్దా.. అని చెన్నై సూపర్ కింగ్స్ ఆలోచిస్తోంది. ఒకవేళ సంజూ శాంసన్‌ను టీమ్‌లోకి తీసుకుంటే అతడికే కెప్టెన్సీ కూడా అప్పగించే అవకాశం ఉంది. ఇతర స్టార్ ప్లేయర్లు ట్రేడ్ జరగకపోతే.. రుతురాజ్ కెప్టెన్‌గా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్సీ మార్పు దాదాపు ఖాయమైంది. సంజూ శాంసన్ టీమ్‌ను వీడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో రియాన్ పరాగ్ లేదా మరో స్టార్ ప్లేయర్‌ను మినీ వేలంలో తీసుకుని కెప్టెన్‌గా నియమించే ఛాన్స్ ఉంది. ఒకవేళ సంజూ టీమ్‌లోనే ఉంటే.. అతనే కెప్టెన్‌గా కొనసాగుతాడు.

## భారత ఓపెనర్ ప్రతికా రావల్‌కు తీవ్ర గాయం



2025 మహిళల వరల్డ్‌కప్ లీగ్ స్టేజ్‌లో భారత్–బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. తొలి నుంచీ వర్షం ఆటకు అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 27 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 27 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో భారత్ ఆధిపత్యం ప్రదర్శిస్తూ విజయం వైపునకు దూసుకెళ్తుండగా వర్షం మరోసారి ఆటకం కలిగించింది. 8.4 ఓవర్ల వద్ద వర్షం రావడంతో ఆట ఆగిపోయింది. అప్పటికి భారత్ స్కోర్ 57–0 గా ఉంది. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్‌తు అతిపెద్ద షాక్ తగిలింది. సెమీఫైనల్‌కు ముందు స్టార్ ఓపెనర్ గాయపడడం టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేస్తుంది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ ప్రతికా రావల్ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు తీవ్ర గాయానికి గురైంది. దీప్తి శర్మ బౌలింగ్‌లో బంగ్లా బ్యాటర్ ఆఫ్ సైడ్? బాదిన షాట్ బౌండరీ వైపునుకు దూసుకెళ్తుంది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న ప్రతీక బంతిని ఆపే ప్రయత్నంలో జారి పడింది. దీంతో ఆమె కాలి చీలమండ మెలికపడి నొప్పితో విలవిల్లాడింది. వెంటనే వైద్య సిబ్బంది వచ్చి ఆమెను మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ప్రతీక కుంటుతూ కనిపించింది. 'ఫీల్డింగ్ చేస్తుండగా ప్రతీకా రావల్ గాయపడింది. ఆమె కాలి చీలమండకు గాయమైంది. ప్రస్తుతం ఆమె స్కానింగ్‌కు వెళ్లింది. రిపోర్టులు రావాల్సి ఉంది. బీసీసీఐ వైద్య సిబ్బంది మాత్రం ఆమె పురోగతిని పర్యవేక్షిస్తుంది' అని టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ పేర్కొంది. కాగా, ఈ టోర్నీలో ప్రతీకా ఓపెనర్‌గా భారత్‌కు అద్భుతమైన ఆరంభాలు ఇస్తోంది. గత మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 122 పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో సత్తా చాటింది. ప్రస్తుత టోర్నీలో ప్రతీక 6 ఇన్నింగ్స్‌ల్లో 51 యావరేజ్‌తో 308 పరుగులు చేసింది. అయితే భారత్ ఈనెల 30 (గురువారం) రెండో సెమీఫైనల్ ఆడాల్సి ఉంది. ఈ పోరులో బలమైన ఆస్ట్రేలియాను ఢీ కొట్టాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రతీక తొందరగా కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.ఇక ఈ మ్యాచ్ రద్దు అవ్వడంతో ఇరుజట్లకు చెరో పాయింట్ దక్కింది. దీంతో భారత్ 7 మ్యాచ్?ల్లో 3 విజయాలతో భారత్ (7 పాయింట్లు) నాలుగో స్థానంతో లీగ్ స్టేజ్?ను ముగించింది. మరోవైపు బంగ్లాదేశ్ ఏడింటిలో ఒకే ఒక్క విజయం (3 పాయింట్లు)తో ఏడో స్థానంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక టోర్నీలో ఒక్క ఓటమి లేని ఆస్ట్రేలియా (13 పాయింట్లు) టాప్‌లో ఉండగా, ఇంగ్లాండ్ (11 పాయింట్లు), సౌతాఫ్రికా (10 పాయింట్లు) రెండు, మూడు స్థానాల్లో వరుసగా ఉన్నాయి.



# కుందనాల బొమ్మ

## వీడియో సాంగ్ విడుదల

బాబీ కొల్లి ఆధ్వర్యంలో, దర్శకుడు రాజేష్ జైకర్ దర్శకత్వంలో రూపొందిన 'కుందనాల బొమ్మ' వీడియో సాంగ్ ను తాజాగా విడుదల చేశారు. విరాజ్ మరియు సంస్కృతి ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రకృతి సౌందర్యాన్ని, మహిళా ఆత్మసౌందర్యాన్ని చెబుతూ ఈ పాటను రూపొందించారు. శేఖర్ మాస్టర్సొం నిరంతగా వ్యవహరించినా ఈ పాటను ఆయన యూట్యూబ్ ఛానెల్ ద్వారా విడుదల చేశారు. విడుదల చేసిన అతి తక్కువ సమయంలోనే వీక్షకుల మన్ననలు పొందుతుంది ఈ సాంగ్. అలాగే సోషల్ మీడియా ట్రెండింగ్ లో ఉంటూ ఎంతో వైరల్ గా మారింది. సింగర్ఈ దీపు ఈ పాటను ఆలపించారు. మార్క్ ప్రశాంత్ స్వరపరిచారు.

# మిరాయ్ భామ మెరుపులు..

## అదరగొట్టిన రితిక నాయక్

రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది.రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. రితికా నాయక్.. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించింది. ఆతర్వాత నటిగా మారి ప్రేక్షకులను అలరిస్తుంది. ఆమె ప్రధానంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. రితిక నాయక్.. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో జోరు మీద దూసుకుపోతున్న హీరోయిన్. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. నాని నటించిన హాయ్ నాన్న మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. ఇక తేజ సజ్జ నటించిన మిరాయ్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. మిరాయ్ సినిమా తర్వాత ఈ చిన్నదాని క్రేజ్ మారిపోయింది. ఇక ఇప్పుడు వరుస ఆఫర్స్ అందుకుంటూ దూసుకుపోతుంది ఈ చిన్నది. అలాగే మెగా హీరో వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబోలో రాబోతున్న కొరియన్ డ్యాక్ డ్రాప్ హారర్ కామెడీ మూవీలోనూ ఈ అమ్మడు ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. రితికా నాయక్ తన అందం, నటనా నైపుణ్యంతో తెలుగు సినీ అభిమానులను ఆకట్టుకుంటూ ఆకట్టుకుంటుంది.



# తీసింది రూ.15 కోట్లతో కొల్లగొట్టింది రూ.800 కోట్లు..

## రికార్డులు అన్నీ బద్దలు



సైలెంట్‌గా వచ్చి.. కొన్ని సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంటాయి. హైప్ లేకుండా రిలీజయ్యి.. ఇండస్ట్రీ రికార్డులు క్రియేట్ చేస్తాయి. ఇప్పుడు అలాంటి ఓ సినిమా గురించి మీకు వివరించబోతున్నామ్. కేవలం రూ.15 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం.. చివరకు ఏకంగా రూ.800 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి.. ఇండస్ట్రీ రికార్డులు బద్దలుకొట్టింది. 16 ఏళ్ల అమ్మాయి చుట్టూ తిరిగే ఆ సినిమా నేమ్ సీక్రెట్ సూపర్ స్టార్. దాదాపు 8 సంవత్సరాల కింద వచ్చిన ఈ చిత్రం.. సెన్సేషన్ క్రియేట్ చేసింది. అద్వైత్ చందర్ డైరెక్ట్ చేసిన ఈ మూవీని అమీర్ ఖాన్ ప్రొడ్యూస్ చేయడంతో పాటు కీలక పాత్ర పోషించాడు. జైరా వసీం పాత్ర ఈ మూవీలో ఎంతో కీలకం. గాయని అవ్వాలనే కలతో.. ఓ యుక్త వయస్సు అమ్మాయి బురఖా ధరించి.. పాటలు పాడి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తుంది. సమాజంలోని చాలా మూఢ కట్టుబాట్లకు ఎదరెళ్తుంది. తన తల్లిని కూడా నరకప్రాయమైన వైవాహిక జీవితం నుంచి విముక్తి కల్పించి.. కొత్త జీవితంవైపు అడుగులు వేసేలా చేస్తుంది. చాలా ఎమోషనల్‌గా సాగే ఈ సినిమాలో బలమైన మెసేజ్ కూడా ఉంటుంది. అందుకే సినిమా అంత సెన్సేషనల్ హిట్ అయింది. లీడ్ రోల్ చేసిన జైరా వసీం పాత్రకు ప్రాణం పోసింది. తన అమోఘమైన నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఈ సినిమాకుగాను తను ఫిల్మ్ ఫేర్‌తో పాటు చాలా అవార్డులు దక్కించుకుంది. ఆమె స్టార్ డమ్ నెక్స్ట్ లెవల్‌కు వెళ్లింది. అయితే ఆమె కెరీర్ మంచి పీక్ సమయంలో ఉండగా.. 2019లో కేవలం 18 ఏళ్ల వయసులోనే నటనకు వీడ్కోలు పలికింది. తన జీవన విధానం, ఆధ్యాత్మిక చింతను ఇబ్బంది కలుగుందని చెప్తూ.. వెండితెరకు దూరమైంది. ఇక ఈ సినిమాకు మన దేశంలో రూ.60 కోట్ల వరకు కలెక్షన్లు వస్తే.. చైనాలో రూ.750 కోట్ల వరకు కలెక్షన్లు వచ్చాయి. మిగితా అన్ని దేశాల్లో కలిపి రూ.40 కోట్లవరకు కలెక్షన్లు వచ్చాయి. అలా మొత్తంగా రూ.850 కోట్ల వరకు ఈ సినిమా వసూలు చేసింది.

# గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను తిరస్కరించిన వంగా




నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళురాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే... 'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మాములూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు. నిజానికి తాను మల్టిపుల్ టాస్క్స్ చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు. తాను గతంలో దర్శకత్వం వహించిన 'చి.లా.సౌ.', 'మన్మధుడు -2' చిత్రాలలో అందుకే నటించలేదని తెలిపాడు. కానీ ఈ సినిమాలో మాత్రం ఆ పాత్ర చేయకతప్పలేదని అన్నాడు. నిజానికి రాహుల్ ఫస్ట్ ఛాయిస్ అయిన సందీప్ రెడ్డి వంగా ఈ పాత్రను చేసి ఉంటే... సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అయ్యి ఉండేది. ఎందుకంటే... 'పుష్ప' సినిమా తర్వాత హిందీలో రష్మికా మందణ్ణకు మళ్ళీ ఆ రేంజ్ హిట్ ఇచ్చిన సినిమా 'యానిమల్'. దాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రశ్మిక స్క్రీన్ షేర్ చేసుకుని ఉంటే... ఖచ్చితంగా అది ఉత్తరాది ఆడియెన్స్ లోనూ క్యూరియాసిటీ క్రియేట్ చేసి ఉండేది.

# మన శంకర్ వరప్రసాద్ గారు

## హాట్ కేకులా బిజినెస్ పార్ట్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మితతో పాటు సాహు గారపాటి కూడా నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ ప్లాన్ చేయబడిన ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. దానికి కారణం అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ అనే చెప్పాలి. ఎందుకంటే, గతంలో ఆయన చేసిన అన్ని సినిమాలు కామెడీ టైమింగ్‌తోనే వర్కౌట్ అయ్యాయి. దానికి తోడు, చివరిగా ఆయన చేసిన విక్టరీ వెంకటేష్ సినిమా, సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ టైమింగ్‌తో పాటు అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ కూడా సింక్ అయితే, ఈ సినిమాని ఆపేవారే లేరని ప్రచారం. ఈ నేపథ్యంలో సినిమా బిజినెస్ కూడా హాట్ కేకులా పూర్తయినట్లుగా సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ తోనే సినిమా బడ్జెట్ అంతా కవర్ అయిపోయినట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో సినిమాల నాన్ థియేటర్ బిజినెస్ గాలిలో దీపంలా మారిపోతున్న తరుణంలో, ఏకంగా షూటింగ్ దశలో ఉండగానే నాన్ థియేట్రికల్ పూర్తి చేసుకోవడం అనేది ఒక ఆసక్తికరమైన పరిణామం అనే చెప్పాలి. ఈ సినిమా డిజిటల్ రైట్స్ జీ సంస్థ దక్కించుకున్నట్లుగా సమాచారం. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది.





Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**